**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక

**టీవీ రిపోర్టర్లు కావలెను**

A.P VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499

యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శుక్రవారం 28-03-2025 | సంపుటి : 11 | సంచిక : 71 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేస్తాం: చంద్రబాబు




2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. ఇప్పటికి రూ. 829 కోట్లు నేరుగా నిర్వాసితుల ఖాతాలో వేసిన ఘనత తమ ప్రభుత్వానిదని చంద్రబాబు అన్నారు. పోలవరంలో నీళ్లు వదిలే ముందే, 2027 నవంబర్ నాటికి పునరావాసం పూర్తి చేస్తామని కూడా సీఎం చంద్రబాబు తేల్చిచెప్పారు. పోలవరం ప్రాజక్టులో భూములు కోల్పోయిన బాధితులకు పునరావాసాలు ఇచ్చిన తర్వాతే ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా చేస్తామన్నారు. మన ఎన్డీయే ప్రభుత్వం వచ్చిందని, సకాలంలో ప్రాజెక్టు పూర్తి చేసుకుందామని అన్నారు. దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటామని నిర్మాణంలో ఆలస్యం వల్ల హైడల్ ప్రాజెక్టు వ్యయం భారీగా పెరిగిందని చంద్రబాబు చెప్పారు. వైఎస్ జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోలవరం నిర్వాసితులకు రూ. 10 లక్షల పరిహారం ఇస్తానన్న విషయాన్ని చంద్రబాబు గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక వైసీపీ ప్రభుత్వం పైసా కూడా విదల్చలేదని చంద్రబాబు ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టు సందర్శనలో భాగంగా నిర్వాసితులతో బాబు ముఖాముఖి నిర్వహించారు. వారి సమస్యలను సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు పై విధంగా వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు ఏరియల్ వ్యూ ద్వారా ప్రాజెక్టు ప్రాంతాన్ని చంద్రబాబు పరిశీలించారు. ఈ ఉదయం పోలవరం ప్రాజెక్టు వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రికి మంత్రులు, జిల్లా నేతలు, అధికారులు ఘన స్వాగతం పలికారు.



# బంగ్లా తాత్కాలిక అధినేతకు ప్రధాని మోదీ లేఖ..

న్యూఢిల్లీ: షేక్ హసీనా ప్రభుత్వాన్ని పడగొట్టి తాత్కాలిక ప్రభుత్వాధినేతగా యూనస్ మహమ్మద్ బంగ్లాదేశ్ లో అధికారం చేపట్టిన నాటి నుంచి ఆ దేశంలో హిందువులపై హింస చర్చనీయాంశంగా మారింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక నివేదికల ప్రకారం, ఆగస్టు 2024 నుంచి ఫిబ్రవరి 2025 మధ్య బంగ్లాదేశ్‌లో మైనారిటీలుగా ఉన్న హిందువులపై 2,374 కి పైగా హింసాత్మక దాడులు జరిగాయంటేనే పరిస్థితి తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ కారణంగానే చిరకాల మిత్రులైన భారత్, బంగ్లాల మధ్య దూరం పెరుగుతూ వస్తోంది. ఇలాంటి సమయంలో స్నేహ హస్తం అందించేందుకు ఇండియా ఎల్లప్పుడూ సిద్ధమనే సంకేతం పంపిస్తూ బంగ్లాదేశ్ 53వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రధాని బంగ్లా తాత్కాలిక అధినేతకు లేఖ రాశారు. అందులో ఏముందంటే..బంగ్లాదేశ్ 53వ జాతీయ దినోత్సవం జరుపుకున్న



సందర్భంగా గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత ముహమ్మద్ యూనస్‌కు లేఖ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానంగా 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం అవిచ్ఛిన్న స్ఫూర్తిని భారతదేశం–బంగ్లాదేశ్ సంబంధాలకు పునాదిగా అభివర్ణించారు. ఆ దేశ స్థాపనలో భారతదేశం పాత్రను బంగ్లాదేశ్‌కు గుర్తు చేశారు. బంగ్లాదేశ్‌లో షేక్ ముజిబురాహ్మాన్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్న సమయంలో లేఖలో విముక్తి యుద్ధం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇంకా ఆ లేఖలో ఏముందంటే, "బంగ్లాదేశ్ జాతీయ దినోత్సవం సందర్భంగా మీకు, బంగ్లాదేశ్ ప్రజలకు నా అభినందనలు తెలియజేస్తున్నాను. మన ద్వైపాక్షిక భాగస్వామ్యానికి పునాది వేసిన మన ఉమ్మడి చరిత్ర, త్యాగాలకు ఈ రోజు నిదర్శనంగా నిలుస్తుంది. బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం స్ఫూర్తి మన సంబంధానికి మార్గదర్శక కాంతిలా కొనసాగుతోంది. ఇది బహుళ విధాలుగా వృద్ధి చెంది మన ప్రజలకు స్పష్టమైన ప్రయోజనాలను కలిగించింది. శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం ఉమ్మడి ప్రయోజనాలు, ఆందోళనలు పరస్పరం భాగస్వామ్యంతో ముందుకు తీసుకెళ్లేందుకు మేం కట్టుబడి ఉన్నాం" అని రాశారు. షేక్ హసీనా బంగ్లాదేశ్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసినప్పటి నుంచి ఆ దేశంలో హిందూ మైనార్టీలపై దాడులు పెరిగాయి. ఈ దాడులను భారత్ ఎప్పటికప్పుడు వ్యతిరేకిస్తూ ఆందోళనలు వ్యక్తంచేస్తుండటంతో ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు పలుచబడ్డాయి. అయినప్పటికీ భారత్– బంగ్లా మైత్రిని నిలబెట్టుకునేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉన్నాయి. ఇందులో భాగంగానే బంగ్లాదేశ్ విదేశాంగశాఖ సలహాదారు ఏప్రిల్ 3–4 మధ్య థాయ్‌లాండ్‌లో జరగనున్న ఏడు దేశాల 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్' (బిమ్‌స్టెక్) సమావేశంలో మోదీతో యూనస్ ద్వైపాక్షిక భేటీ ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

# పిఠాపురం అభివృద్ధిలో మరో ముందడుగు



అమరావతి: పిఠాపురం అభివృద్ధిపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగానే కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. పిఠాపురం నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు పర్యటించారు. పిఠాపురం అభివృద్ధి పనులపై ఇవాళ అధికారులతో పవన్ కల్యాణ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. పిఠాపురం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి వారం సమీక్ష చేపట్టాలి... క్షేత్ర స్థాయిలో పురోగతిని పరిశీలించాలని అన్నారు. మౌలిక వసతుల కల్పన విషయంలో చురుగ్గా వ్యవహరించాలని ఆదేశించారు. నియోజకవర్గం అభివృద్ధికి వివిధ పథకాల ద్వారా నిధులు సమకూరుస్తున్నామని స్పష్టం చేశారు. వాటిని సద్వినియోగం చేసి ప్రజలకు మేలు చేసే బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. శాంతిభద్రతల అంశంపై సంబంధిత విభాగం ఉన్నతాధికారులు, రాష్ట్ర డీజీపీ దృష్టికి తీసుకువెళ్తామని పవన్ కల్యాణ్ తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం గుడ్‌న్యూస్.. ఆ నిధులు విడుదల

ఏపీ పర్యాటక అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పర్యాటక రంగానికి అవసరమైన నిధులను విడుదల చేసింది. ఈ మేరకు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు. అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. కేంద్ర ప్రభుత్వ స్వదేశీ దర్శన్ స్కీమ్ 2.0 క్రింద ఏపీలోని సూర్యలంక బీచ్ అభివృద్ధికి రూ. 97.52 కోట్ల నిధులు విడుదల చేసింది. ఈ మేరకు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ గురువారం నాడు ఓ ప్రకటన విడుదల చేశారు. త్వరలోనే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో సూర్యలంక బీచ్ రూపురేఖలు మారుస్తామని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఇటీవల న్యూఢిల్లీ పర్యటనలో కేంద్ర పర్యాటకశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కలిసి సూర్యలంక బీచ్‌కు నిధులు ఇవ్వమని మంత్రి కందుల దుర్గేష్ కోరారు.

# ఆ ఒక్క మెసేజ్‌తో రంగంలోకి దిగిన మంత్రి నారా లోకేష్




గుంటూరు జిల్లా: ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ మరోసారి మానవత్వం చాటుకున్నారు. సోషల్ మీడియాలో తన దృష్టికి వచ్చిన సమస్యలపై వేగంగా స్పందిస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సాయం చేస్తున్నారు. లోకేష్ సేవాగుణంపై ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా.. లోకేశ్ క్షణాల్లో స్పందించడంతో ఒకరికి అవయవ దానం, మరొకరికి ప్రాణదానం జరుగనుంది. గుంటూరులోని రమేష్ ఆస్పత్రిలో తీవ్ర అనారోగ్యంతో చేరిన చెరుకూరి సుష్మ బ్రెయిన్ డెడ్‌కు గురి అయ్యారు. దీంతో సుష్మ కుటుంబ సభ్యులు ఆమె అవయవాలను దానం చేయడానికి నిర్ణయించుకున్నారు. సుష్మ అవయవదానంతో తిరుపతిలో మరొకరికి ప్రాణదానం జరుగనుంది. సుష్మ గుండెను తిరుపతిలోని మరొకరికి అమర్చనున్నారు. గుంటూరు నుంచి తిరుపతికి గుండెను తరలించడానికి సొంత ఖర్చులతో మంత్రి లోకేశ్ ప్రత్యేక విమానం ఏర్పాటు చేశారు. ఇవాళ(గురువారం) రాత్రి 7 గంటలకు గ్రీన్ ఛానెల్ ద్వారా గుండెను గుంటూరు రమేష్ ఆస్పత్రి సిబ్బంది తిరుపతికి తరలించనున్నారు. దీంతో గుండె మార్పిడి విజయవంతం చేయడానికి వైద్యులు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నారు. సకాలంలో స్పందించిన మంత్రి నారా లోకేశ్‌కు సుష్మ కుటుంబ సభ్యులు, రమేశ్ హాస్పిటల్స్ వైద్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# దర్శకుడు మెహర్ రమేష్ ఇంట్లో విషాదం.. సంతాపం తెలిపిన పవన్ కళ్యాణ్

టాలీవుడ్ దర్శకుడు మెహర్ రమేష్ ఇంట్లో విషాదం చోటు చేసుకుంది. అతడి సోదరి మాదాసు సత్యవతి ఈ రోజు హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచింది. దీంతో టాలీవుడ్ ప్రముఖులు ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా సత్యవతి మృతిపట్ల తన సంతాపాన్ని తెలియజేశారు. సత్యవతి మరణ వార్త తనను ఎంతగానో కలచివేసిందని, ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. దర్శకుడు మెహర్ రమేశ్ సోదరి శ్రీమతి మాదాసు సత్యవతి గారు ఈరోజు హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారని తెలిసి ఎంతో బాధపడ్డాను. శ్రీమతి సత్యవతి గారి ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి కోరుకుంటున్నాను. వారి కుటుంబం విజయవాడలోని మాచవరం ప్రాంతంలో నివసించేది. చదువుకునే రోజుల్లో వేసవి సెలవులు వచ్చినప్పుడు వారి ఇంటికి వెళ్లేవాళ్లం. రమేష్, సత్యవతి గారు మరియు కుటుంబంలోని ఇతర సభ్యులతో కలిసి ఎంతో ఆనందంగా సమయం గడిపిన జ్ఞాపకాలు ఉన్నాయి. శ్రీమతి సత్యవతి గారి కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను.



# వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింల హక్కులకు భంగం

## తమిళనాడు అసెంబ్లీలో స్టాలిన్ తీర్మానం



చెన్నై,మార్చి27 కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ సవరణ బిల్లు 2024కు వ్యతిరేకంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ గురువారం రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం హక్కుల్ని నాశనం చేస్తోంది స్టాలిన్ అన్నారు. ఈ బిల్లుపై గురువారం అసెంబ్లీలో మాట్లాడుతూ.. 'కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర హక్కులు, సంస్కృతి సంప్రదాయాలకు వ్యతిరేకంగా పథకాలను ప్రవేశపెడుతోంది. భారతదేశంలో వివిధ సంస్కృతులు, సంప్రదాయాలు, భాషలు ఉన్నాయి. కానీ వారు రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకునే ఉద్దేశంతోనే వీటన్నింటినీ చేస్తున్నారు. ఇటీ–వల కేంద్రం తెచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింలకు వ్యతిరేకంగా ఉంది. ఈ బిల్లు ముస్లిం హక్కుల్ని నాశనం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం ముస్లింల సంక్షేమం గురించి గానీ, హక్కుల గురించి గానీ ఎప్పుడూ ఆలోచించలేదు. కాబట్టి కేంద్రం తెచ్చిన ఈ బిల్లుకి వ్యతిరేకంగా మేము తీర్మానం చేయాల్సిన స్థితిలో ఉన్నామని ఆయన అన్నారు. వక్ఫ్‌బోర్డులో ఇద్దరు ముస్లిమేతరులు భాగం కావడం.. వక్ఫ్ ఆస్తుల్ని ఆక్రమించుకోవడానికి ఒక మార్గం. దీనికే ముస్లింలు భయపడుతున్నారు. ఇది మత స్వేచ్ఛకు విరుద్ధం. ముస్లిం మనోభావాలను దెబ్బతీస్తోంది. వీటిపై కేంద్ర ప్రభుత్వం పట్టించుకోదు. ఈ బిల్లు జెఏసిలోని డిఎంకె సభ్యులు ఎ.రాజా, ఎం.ఎం అబ్దుల్లా దీనికి వ్యతిరేకంగా మాట్లాడారు. డిఎంకెతో సహా అనేక పార్టీలు దీనిని వ్యతిరేకించాయి. వక్ఫ్ బిల్లును పార్లమెంటు–లో ఎప్పుడైనా ప్రవేశపెట్టవచ్చు. ప్రతిపక్షంగా ఈ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాము. ఈ సవరణ భవిష్యత్తులో వక్ఫ్‌బోర్డును అణిచివేస్తుంది.

# సంపాదకీయం

శుక్రవారం 28-03-2025

## జమిలీకి జై కొట్టేస్తున్నారు...

దేశంలో ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చింది భారతీయ జనతా పార్టీ. 2014, 2019, 2024 ఎన్నికల్లో హ్యాట్రిక్ కొట్టింది. అటు చాలా రాష్ట్రాల్లో సైతం రాగలిగింది. ఇంకొన్ని రాష్ట్రాల్లో మిత్రపక్షాలతో కలిసి అధికారాన్ని పంచుకుంటుంది. ఎలా చూసినా బిజెపి బలమైన శక్తిగా ఉంది. అందుకే ఈ శక్తిని పదిల పరుచుకునేందుకు బిజెపి సరికొత్త ప్రయోగం 'జమిలి' వైపు అడుగులు వేస్తున్నట్లు సమాచారం. అయితే ఈ మాట చాలా రోజులుగా వినిపిస్తోంది. తెర వెనుక కార్యాచరణ జరుగుతోంది. అయితే తాజా పరిస్థితులను చూస్తుంటే మాత్రం బిజెపి జమిలి వైపేనని తేలిపోతోంది.మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి ఆశించిన ఫలితాలు రాలేదు. బిజెపి సొంతంగానే మ్యాజిక్ ఫిగర్ దాటుతుందని అంతా అంచనా వేశారు. కానీ జనాలు అవకాశం ఇవ్వలేదు. మ్యాజిక్ ఫిగర్ కు 40 సీట్లు దూరంగా బిజెపి ఉండిపోయింది. అటువంటి సమయంలోనే తెలుగుదేశం పార్టీతోపాటు నితీష్ పార్టీ అండగా నిలిచింది. అప్పుడే జమిలీ ఎన్నికల ఆలోచనకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. జమ్మూ కాశ్మీర్ తో పాటు ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇబ్బందులు ఎదురయ్యేసరికి జమిలి అంశం పక్కన పెట్టింది బిజెపి.తర్వాత మహారాష్ట్ర, 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో బిజెపి అధికారంలోకి రావడంతో జమిలిపై కదలిక వచ్చింది. వచ్చే ఎన్నికల్లో కూడా సత్తా చాటాలని బిజెపి భావిస్తోంది. తద్వారా కాంగ్రెస్ పార్టీకి ఉన్న రికార్డులను అధిగమించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అయితే ఇప్పుడు బిజెపి పరిస్థితి బాగుంది. ఆ పార్టీపై పాజిటివ్ ప్రచారం ఉంది. అందుకే ఇటువంటి సమయంలో జమిలి ఎన్నికల ద్వారా అనుకున్నది సాధించాలని చూస్తోంది. ఇప్పటికే జమిలి బిల్లు పార్లమెంటు ముందుకు వచ్చింది. ఆరు నెలల పాటు అధ్యయనం కూడా ముగిసింది. బిజెపి పాలిత రాష్ట్రాలే ఇప్పుడు ఎక్కువగా ఉన్నాయి. చాలా రాష్ట్రాల్లో బలమైన మిత్రపక్షాలు కూడా కొనసాగుతున్నాయి. అందుకే జమిలీపై ఏకాభిప్రాయానికి వచ్చి.. ముందస్తు ఎన్నికలకు సిద్ధపడుతోంది బీజేపీ. మరి కాషాయ దళం ప్రయత్నాలు ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.ప్రస్తుతం కేంద్రంలో పాలుపంచుకుంటున్న కీలక నేత చంద్రబాబు సైతం జమిలి కి జై కొట్టారు. అన్ని ఎన్నికలు ఒకేసారి జరిగితే ఖర్చు ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. ఇది దేశానికి అవసరం కూడా అన్నారు. అయితే బిల్లు ప్రకారం, దేశంలో జమిలి ఎన్నికలు 2034 నుంచి జరిగే అవకాశముంది. 129వ రాజ్యాంగ సవరణ బిల్లు చట్టరూపం సంతరించుకున్నాక జరిగే సాధారణ ఎన్నికల అనంతరం ఏర్పడే లోక్‌సభ తొలి సిటింగ్ దేకు రాష్ట్రపతి నోటిఫికేషన్ జారీ చేస్తారు. అపాయింటెడ్ డేగా పిలిచే ఆ రోజు తర్వాత ఏర్పడిన అన్ని అసెంబ్లీలు కూడా లోక్‌సభ కాలపరిమితితోపాటే ముగుస్తాయి. ఆ తర్వాత నుంచి లోక్‌సభ, అసెంబ్లీల ఎన్నికలన్నీ ఏకకాలంలో జరుగుతాయి. లోక్‌సభగానీ, అసెంబ్లీగానీ పూర్తికాలం ముగియక ముందే రద్దయితే వాటికి 5 ఏళ్ల కాలంలో మిగిలిన సమయానికే ఎన్నికలు జరుగుతాయని బిల్లు పేర్కొంది. అందువల్ల జమిలి విధానం 2029 సార్వత్రిక ఎన్నికల తర్వాతే ఆచరణలోకి వస్తుంది. ఉదాహరణకు 2029 మేలో సార్వత్రిక ఎన్నికలు జరిగిన అనంతరం ఏర్పడే 19వ లోక్‌సభ మొదటి సిటింగ్ తేదీని రాష్ట్రపతి జూన్ 1గా నిర్ధరిస్తే ఆ తర్వాత ఏర్పడే అసెంబ్లీలన్నీ ఆ లోక్‌సభతోపాటే ముగుస్తాయి. దీనివల్ల ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీ ఎన్నికలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు.2004 నుంచి కూడా వాటి ఎన్నికలు లోక్‌సభ ఎన్నికలతోపాటే జరుగుతున్నందున 2029, 2034లోనూ అదే విధానం కొనసాగుతుంది. తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లకు తదుపరి అసెంబ్లీ ఎన్నిక 2028 నవంబరు- డిసెంబరులో జరిగి 2033 నవంబరు వరకూ మనుగడలో ఉంటాయి. 2029లో ఏర్పడే 19వ లోక్‌సభ కాలపరిమితి 2034 మేలో ముగియనున్నందున 2033లో జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు, 2034 లోక్‌సభ ఎన్నికలకు మధ్య ఏర్పడే 6 నెలల వ్యవధికి రాష్ట్రపతి పాలన విధించే అవకాశం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. 2028 మే, జూన్ నెలల్లో జరిగే కర్ణాటక, త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ లాంటి రాష్ట్రాల అసెంబ్లీలు 2033 మే, జూన్‌లలో ముగుస్తాయి. 2034తో జరిగే లోక్‌సభ ఎన్నికలతో వీటికి ఏడాది వ్యవధి ఉంటుంది కాబట్టి ఆ ఏడాదికే అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తారా లేదంటే వాటికీ రాష్ట్రపతి పాలన అమలు చేస్తారా అన్నది చూడాలి. మిగిలిన రాష్ట్రాల్లోనూ ముందూ వెనుకా ఎన్నికలు ఉండటంతో ఏం చేస్తారన్నది వేచి చూడాలి.మరోవైపు బీహార్ లో ఎన్నికలు సమీపిస్తున్నాయి. అక్కడ ఎన్డీఏ భాగస్వామ్య పక్షం అధికారంలో ఉంది. ఆ అసెంబ్లీ ఎన్నికలతో పాటు జమిలి జరిగితే తప్పకుండా సీఎం నితీష్ కుమార్ ఆహ్వానిస్తారు. అయితే ఈ విషయంలో పక్కా ఆలోచనతో అడుగులు వేస్తోంది

# టెస్లాకు వరుస షాకులు

న్యూఢిల్లీ, మార్చి 27, చైనాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల దిగ్గజం బీవైడీ ఇదివరకే ఎలన్ మస్క్, టెస్లా ఆధిపత్యానికి సవాల్ విసురుతున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు, యూరప్‌కు చెందిన మరో రెండు ప్రముఖ కార్ల తయారీ సంస్థలు బీఎండబ్ల్యూ , ఫోక్స్‌వ్యాగన్ కూడా అమ్మకాల విషయంలో టెస్లాను వెనక్కి నెట్టాయి. టెస్లాకు చైనా, అమెరికా తర్వాత యూరప్ అతిపెద్ద మార్కెట్. కానీ ఇక్కడ కూడా చైనాకు చెందిన బీవైడీ.. టెస్లాకు గట్టి పోటీ ఇస్తుంది. అంతేకాకుండా, యూరప్‌కు చెందిన ఫోక్స్‌వ్యాగన్, బీఎండబ్ల్యూ గ్రూప్ ఎలక్ట్రిక్ కార్ల అమ్మకాలు యూరోపియన్ మార్కెట్‌లో గణనీయంగా పెరిగాయి. దీని ప్రభావం టెస్లా అమ్మకాలపై స్పష్టంగా కనిపిస్తోంది.యూరోపియన్ మార్కెట్‌లో ఫిబ్రవరి నెల టెస్లాకు అంతలా కలిసి రాలేదు. రాయిటర్స్ వార్తా సంస్థ కథనం ప్రకారం, జాటో డైనమిక్స్ అనే రీసెర్చ్ ప్లాట్ ఫామ్ విడుదల చేసిన డేటా ప్రకారం ఫిబ్రవరిలో యూరప్‌లో టెస్లా అమ్మకాలు భారీగా పడిపోయాయి. యూరోపియన్ యూనియన్‌లోని 25 దేశాలు, బ్రిటన్, నార్వే, స్విట్జర్లాండ్‌లను కలిపి యూరోపియన్ మార్కెట్‌లో ఫిబ్రవరిలో టెస్లా అమ్మకాలు 44 శాతం తగ్గాయి. దీంతో కంపెనీ మార్కెట్ వాటా కూడా 9.6శాతానికి పడిపోయింది. ఈ నెలలో కంపెనీ కేవలం 16వేల యూనిట్ల కార్లను మాత్రమే విక్రయించగలిగింది. గత ఐదేళ్లలో ఫిబ్రవరి నెలలో ఇదే అత్యల్ప మార్కెట్ వాటా ఇదే కావడం గమనార్హం.సమయంలో ఫోక్స్‌వ్యాగన్ బ్యాటరీ ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు ఏకంగా 180శాతం మేర పెరిగాయి. కంపెనీ మొత్తం 20వేల కార్లను విక్రయించింది. మరోవైపు బీఎండబ్ల్యూ, దాని అనుబంధ సంస్థ మినీ బ్రాండ్ కలిపి ఫిబ్రవరిలో 19వేల యూనిట్ల కార్లను విక్రయించాయి. యూరప్‌లో చైనా ఎలక్ట్రిక్ కార్ల బ్రాండ్ల అమ్మకాలు కూడా గణనీయంగా పెరిగాయి. బీవైడీ అమ్మకాలు 94 శాతం పెరిగి 4వేల యూనిట్లకు చేరుకోగా, పోల్‌స్టార్ అమ్మకాలు 84 శాతం పెరిగి 2వేల యూనిట్లుగా నమోదయ్యాయి. అలాగే, ఎక్స్‌పెంగ్ వెయ్యి కార్లను, లీప్‌మోటర్ 900 కార్లను విక్రయించాయి. విశేషం ఏమిటంటే.. చైనాకు చెందిన అన్ని కంపెనీల మొత్తం అమ్మకాలు టెస్లా కంటే ఎక్కువగా ఉన్నాయి.కార్ల అమ్మకాల పరంగా చూస్తే 2024లో టెస్లా 17.7 లక్షల కార్లను ఉత్పత్తి చేసింది. అదే సమయంలో బీవైడీ ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు 17.6 లక్షలుగా ఉన్నాయి. ఇందులో బీవైడీ హైబ్రిడ్ కార్ల అమ్మకాలు కలిపితే ఆ సంఖ్య 42.5 లక్షలకు చేరుకుంటుంది.

# కరీంనగర్ లో క్షుద్రపూజల కలకలం

వరంగల్, మార్చి 27, మంత్రాలకు చింతకాయలు రాలవు అని కొందరు అంటారు కదా.. ఎందుకు రాలవో చూస్తామంటున్నారు కొందరు మాయగాళ్లు. ప్రజలను నమ్మించి, మాటల్తో మాయ చేసి ఓం భీమ్ భుష్ అని మంత్రాలు మాత్రం మారడం లేదు.ప్రస్తుతం అంతరిక్షంలో రాకెట్లు దూసుకెళుతున్నాయి. అరచేతిలోనే ప్రపంచాన్ని చూడగలుగుతున్నారు. సాంకేతిక కొత్త పుంతలు తొక్కుతున్నాయి. కానీ ఇలాంటి మూఢ నమ్మకాలు రాజ్యం ఏలుతున్నాయి. చేతబడి, క్షుద్రపూజల పేరుతో జనాలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నారు. తాజాగా జనగామ జిల్లాలో క్షుద్ర పూజలు కలకలం రేపాయి. ఏకంగా యువతి లోదుస్తులు క్షుద్ర పూజలలో కనిపించడంతో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.పాలకుర్తి గ్రామ శివారు దర్ధపల్లి వాగులో గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేశారు. కోడిని బలిచ్చి, పసుపు, కుంకుమ నిమ్మకాయలతో పూజలు చేసినట్లు అనవాళ్లు ఉన్నాయి. క్షుద్రపూజలు చేసిన స్థలంలో యువతి లోదుస్తులు లభించాయి. యువతికి చేతబడి చేసినట్లుగా స్థానికులు అనుమానిస్తున్నారు.అయితే అర్ధరాత్రి సమయంలో మంత్రాల శబ్దాలు విని కొందరు రైతులు.. ఘటనా స్థలానికి చేరుకున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. అక్కడ రైతులను చూసి ముగ్గురు వ్యక్తులు పారిపోయినట్లు వారు తెలిపారు. వెంటనే గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించడంతో.. ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. దీని వెనుక ఎవరున్నారు. ఆ ముగ్గులో ఉన్న దుస్తులు ఎవరివి అన్న కోణంలో పరిశీలిస్తున్నారు. ఎవరైనా యువకులు కావాలనే వశీకరణం పేరుతో ఇలాంటి చర్యలకు పాల్పడవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారుఎవరు చేశారో ఎందుకు చేశారో తెలీదు. కానీ రోడ్లపై ఇలా భయంకరమైన పద్ధతిలో పూజలు చేయడం గ్రామాల్లో సంచలనంగా మారింది. స్త్రీ ఆకారంలో ముగ్గు వేయడం.. అందులో ఓ యువతి లో దుస్తులు ఉండటం చూసి స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ సైకో పూజలు చేస్తుంది ఎవరు? చేయిస్తుంది ఎవరు పట్టుకుని జైల్లో వేస్తే.. వీళ్ల పవర్ ఏంటో తెలుస్తుందని ప్రజలు పోలీసులను కోరుతున్నారు.మంత్రాల శబ్దం వస్తున్న వైపు నెమ్మదిగా.. అడుగుల శబ్దం రాకుండా జాగ్రత్తగా వెళ్తున్నారు. ముందుకు వెళ్తున్నా కొద్దీ మంత్రాలు మరింత గట్టిగా వినిపిస్తున్నాయి. స్టెతస్కోప్ అవసరం లేకుండానే.. వాళ్ల గుండె చప్పుడు వాళ్లకే వినిపించేంతగా భయం పెరుగుతోంది. అయినా సరే.. వెనక్కి వెళ్లకుండా ఈ మంత్రాల సంగతేంటో తెలుసుకోవాలని నిర్ణయించుకుని ముందుకే సాగారు. కాస్త దూరం వెళ్లిన తర్వాత ఓ పొలం దగ్గర.. ముగ్గురు వ్యక్తులు కూర్చుకుని కనిపించారు. వాళ్లు అక్కడ ఏం చేస్తున్నారో తెలుసుకునేందుకు కాస్త వేగంగా అడుగులు వేసేసరికి.. ఆ అలజడి విన్న ముగ్గురు రైతులను చూశారు. ఇంకేముంది.. అన్నీ అక్కడే వదిలేసి మెరుపు వేగంతో అక్కడి నుంచి పారిపోయారు. వాళ్లను పట్టుకునేందుకు రైతులు కూడా ప్రయత్నించారు కానీ.. ఫలితం లేకపోయిందిఅప్పటివరకు ఆ ముగ్గురు కూర్చున్న దగ్గరి సన్నివేశం చూసి.. రైతులకు గుండెలు కడుపులోకి జారిపోయాయి. అక్కడ ఆ ముగ్గురు చేసింది.. మీరనుకున్నట్టుగానే క్షుద్రపూజే. అచ్చంగా పొలిమేర సినిమాలో చేసినట్టుగానే.. పసుపు, కుంకుమ, గులాల్‌తో ముగ్గేసి.. అందులో నిమ్మకాయలు పెట్టి, కోడిని కూడా బలిచ్చారు. అవన్నీ చూసి రైతులు భయపడగా.. అక్కడున్న మరో ఐటమ్ చూసి ఆశ్చర్యం కలిగింది. అదే.. అమ్మాయి లోదుస్తులు. అక్కడ క్షుద్రపూజ చేస్తున్నారు అందులో అమ్మాయికి చెందిన లోదుస్తులు ఉన్నాయంటే.. వాళ్లు ఎవరో యువతి మీద ఈ బ్లాక్ మ్యాజిక్ ప్రయోగిస్తున్నారని రైతులకు అర్థమైంది.గుండెలు గులాబ్ జాములయ్యే ఈ ఘటన.. జనగామ జిల్లాలోని పాలకుర్తి గ్రామ శివారు దర్ధపల్లి వాగులో చోటుచేసుకుంది. ఈ క్షుద్ర పూజల విషయం గ్రామంలో తెలియటంతో.. గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అసలు ఆ క్షుద్రపూజలు చేసిన ముగ్గురు వ్యక్తులు ఎవరూ..? వాళు ఏ అమ్మాయి మీద బ్లాక్ మ్యాజిక్ చేశారన్నది.. ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.ప్రపంచమంతా విజ్ఞానంతో అంతరిక్షంలోకి వెళ్తుంటే.. మన వాళ్లు మాత్రం ఇప్పటికీ పసుపు, కుంకుము, నిమ్మకాయలు, నల్లకోడి, వెంట్రుకలు అంటూ క్షుద్రపూజలు, బ్లాక్ మ్యాజిక్ అంటూ ఇంకా అర్ధరాత్రులు భయపెట్టే విన్యాసాలు చేస్తూనే ఉన్నారు. వాటిని చూస్తూ జనాలు భయపడుతూనే ఉన్నారు. అందులోనూ.. ఈ తాజా ఘటనలో ఓ అమ్మాయికి చెందిన లోదుస్తులతో క్షుద్రపూజలు చేస్తున్నారంటే.. ఎంతకు దిగజారిపోయారన్నది అర్థం చేసుకోవచ్చుముగ్గులు, నిమ్మకాయలు వేసి క్షుద్ర పూజలు చేయడం ఇటీవల ఎక్కడ బడితే అక్కడ దర్శనమిస్తున్నాయి. ఇదంతా ఓ పెద్ద మూఢ నమ్మకం అని వివరించినా.. కొంత మంది మాత్రం మూర్ఖంగా వ్యవహరిస్తూ.. ఇలాంటి పూజలు నిర్వహిస్తున్నారు. గుప్త నిధుల కోసం, ప్రత్యర్థులను నాశనం చేయడం కోసం క్షుద్రపూజలకు పాల్పడుతున్నారు కొందరు మూర్ఖులు.

# ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ మీటింగ్....ఫిక్స్

హైదరాబాద్, మార్చి 27, బీఆర్ఎస్ ప్లీనరీ, సిల్వర్ జూబ్లీ వేడుకలకు సరైన వేదిక కోసం ఆ పార్టీ తీవ్ర కసరత్తు చేస్తోంది. ఇప్పటికే వరంగల్ నగర శివారులోని దేవన్నపేట, భట్టుపల్లి ప్రాంతాలను ఆ పార్టీ నాయకులు పరిశీలించగా.. రెండ్రోజుల కిందట మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఘట్ కేసర్ పేరు తెరమీదకు వచ్చింది.రాష్ట్ర రాజధాని, హైదరాబాద్‌కు అతి దగ్గరలో ఉండటం, బహిరంగ సభ కోసం జన సమీకరణకు వీలుంటుందనే ఉద్దేశంతో ఘట్ కేసర్ ఫిక్స్ అయినట్టేనని అంతా భావిస్తుండగా.. తాజాగా ఆ లొకేషన్ మరో చోటుకు షిఫ్ట్ అయినట్లు తెలుస్తోంది. పై మూడు ప్రాంతాలను కాదని, గులాబీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సూచన మేరకు బహిరంగ సభ నిర్వహణకు హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తిని సెలెక్ట్ చేసినట్లు చర్చ జరుగుతోందిఈ మేరకు బుధవారం బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు వొడితెల సతీశ్ బాబు, దాస్యం వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డి ఎల్కతుర్తి శివారులోని ఓపెన్ ల్యాండ్స్ ను పరిశీలించారు. అక్కడ సువిశాలమైన స్థలం ఉండటంతో దాదాపుగా ఎల్కతుర్తినే ఫైనల్ చేసేందుకు ఇక్కడి నేతలు ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. అక్కడ భూములున్న నేతల నుంచి సభ నిర్వహణకు స్థలం ఇచ్చేందుకు అంగీకార పత్రాలు కూడా సేకరిస్తుండటంతో బీఆర్ఎస్ రజతోత్సవ సంబరాలకు ఎల్కతుర్తి వేదిక కానుందనే ప్రచారం జోరందుకుంది.బీఆర్ఎస్ పార్టీ 2001 ఏప్రిల్ 27న ఏర్పడగా.. పార్టీ ఆవిర్భవించి 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా 2021 నవంబర్ లో దీక్షా దివస్ రోజున వరంగల్ లో భారీ బహిరంగ సభ నిర్వహణకు గులాబీ నేతలు కసరత్తు చేశారు. అప్పటికీ అధికారంలో ఉండటం, జన సమీకరణ ఈజీగా ఉంటుందనే ఉద్దేశంతో వరంగల్ నగర శివారులోని దేవన్నపేట ప్రాంతాన్ని ఎంపిక చేశారు.అక్కడున్న వ్యవసాయ పొలాలు, ఓపెన్ ల్యాండ్స్, వెంచర్లను చదును చేసి దాదాపు 15 లక్షల మందితో సభ నిర్వహించేందుకు కసరత్తు చేశారు. కానీ అక్కడి రైతులు తీవ్రంగా వ్యతిరేకించడంతో పాటు పార్టీ నేతలను ఎక్కడికక్కడ అడ్డుకుని నిరసనలు చేపట్టారు. అయినా ఎలాగూ అధికారంలో ఉన్నామన్న ధైర్యంతో రైతుల నిరసనలను పట్టించుకోకుండా వారి భూములను బలవంతంగా సాఫ్ చేసేందుకు ప్రయత్నం చేశారు. కానీ చివరకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో 15 లక్షల మందితో నిర్వహించాలనుకున్న సభ కాస్త రద్దయ్యింది.ఇప్పుడు పార్టీ 25 ఏళ్లు అవుతున్న సందర్భంగా 10 లక్షల మందితో భారీ బహిరంగ సభకు మరోసారి ప్లాన్ చేశారు. ఇందుకు మొదట వరంగల్ శివారు దేవన్నపేట ప్రాంతాన్నే పరిశీలించారు. కానీ గతంలో ఇక్కడి రైతుల నుంచి వ్యక్తమైన వ్యతిరేకత దృష్ట్యా ఆ నిర్ణయాన్ని మార్చుకున్నట్లు సమాచారం . అనంతరం వరంగల్ భట్టుపల్లి ప్రాంతాన్ని కూడా చూశారు. కానీ అక్కడ అంత పెద్ద సభ నిర్వహణ సాధ్యం కాదన్న ఉద్దేశంతో భట్టుపల్లిని కూడా క్యాన్సిల్ చేసినట్లు తెలిసింది.దేవన్నపేట, భట్టుపల్లి అనంతరం గులాబీ దళపతి కేసీఆర్ ఘట్ కేసర్ పేరును తెరమీదకు తెచ్చారు. అక్కడి ఎమ్మెల్యే మల్లారెడ్డికి సమాచారం అందించి, సభ నిర్వహణకు అనువైన స్థలాన్ని పరిశీలించాల్సిందిగా సూచించారు. దీంతో ఘట్ కేసర్ ఫిక్స్ అయినట్టేనని అంతా అనుకున్నారు.హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోనే ఉండటం, ఇక్కడ సభ సక్సెస్ అయితే తనకు కూడా ప్లస్ అవుతుందన్న ఉద్దేశంతో ఎల్కతుర్తిలోనే సభ నిర్వహించేందుకు వొడితెల సతీశ్ బాబు పట్టుబడుతున్నట్లు తెలిసింది. ఈ మేరకు బుధవారం మాజీ ఎమ్మెల్యేలు వొడితెల సతీశ్ బాబు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, దాస్యం వినయ్ భాస్కర్, మరికొందరు నేతలు ఎల్కతుర్తి, గోపాలపూర్, చింతలపల్లి పరిసర ప్రాంతాల్లోని స్థలాలను పరిశీలించారు.ఉమ్మడి వరంగల్, కరీంనగర్, మెదక్ జిల్లాల జంక్షన్ గా ఉండటం, జన సమీకరణ, బహిరంగ సభకు వచ్చే వాహనాలకు ఎన్హెచ్ 563, ఎన్హెచ్ 765డీజీ రోడ్లతో మెరుగైన రవాణా సదుపాయం ఉంటుందన్న ఉద్దేశంతో దాదాపుగా ఎల్కతుర్తిని ఖరారు చేసినట్లు తెలిసింది.

# జేఈఈ డ్రెస్ కోడ్...

హైదరాబాద్, మార్చి 27,దేశవ్యాప్తంగా జేఈఈ మెయిన్ తుది విడత పరీక్షలు సమీపిస్తున్నాయి. ఈ క్రమంలో పరీక్షల నిర్వహణకు ఎన్‌టీఏ ఏర్పాట్లు చేస్తోంది. ఏప్రిల్ 2, 3, 4, 7, 8, 9 తేదీల్లో ఈ పరీక్షలు జరుగనున్నాయి. రోజుకు రెండు షిఫ్టుల్లో ఈ పరీక్షలు జరుగుతాయి. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మొదటి షిఫ్టు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రెండో షిఫ్టు పరీక్షలు జరుగుతాయి. ఏప్రిల్ 8వ తేదీన పరీక్ష మొదటి షిఫ్టులో మాత్రమే జరగనుంది. అలాగే ఏప్రిల్ 9న పేపర్ 2ఏ (బీఆర్క్), పేపర్-2బి (బిప్లానింగ్, పేపర్ 2ఎ, బి (బీఆర్క్, బి ప్లానింగ్) పరీక్ష ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు జరగనుంది. ఇక ఇప్పటికే సిటీ ఇంటిమేషన్ స్లిప్పులు ఇప్పటికే అందుబాటులో తీసుకురాగా.. తాజాగా జేఈఈ మెయిన్ సెషన్ 2 అడ్మిట్ కార్డులు కూడా ఎన్టీయే విడుదల చేసింది. ఈ నేపథ్యంలో పరీక్ష రాసే అభ్యర్థులకు పలు ముఖ్య సూచనలు జారీ చేసింది. విద్యార్థుల డ్రెస్ కోడ్‌పై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ప్రతి తప్పు ప్రశ్నకు నెగెటివ్ మార్కులు ఉంటాయి. అందుకే ఈ విషయంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండి జవాబులు గుర్తించాలి.జేఈఈ అభ్యర్థులు తీసుకోవల్సిన జాగ్రత్తలు ఇవే..పరీక్ష సమయానికి గంట ముందే కేంద్రానికి చేరుకోవాలి. ఉదయం సెషన్‌లో 8.30, మధ్యాహ్నం సెషన్‌లో 2.30 గంటలకే గేట్లు మూసి వేస్తారు. ఆ తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ లోనికి అనుమతించరు. ఉదయం 7.30 నుంచి 8.30, మధ్యాహ్నం 1.30 నుంచి 2.30 గంటల మధ్య పరీక్షా కేంద్రాల్లోకి అనుమాతిస్తారు.ఎట్టిపరిస్థితుల్లోనూ మొబైల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించరు.ఆధార్, పాస్‌పోర్ట్, రేషన్ కార్డు లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు (ఐడెంటిటీ) కార్డు పరీక్ష కేంద్రానికి తీసుకెళ్లాలి.రెండు పాస్‌పోర్టుసైజ్ ఫొటోలు, ట్రాన్స్‌పరెంట్ పెన్ను, అడ్మిట్ కార్డును మాత్రమే అనుమతిస్తారు. బీఆర్క్ పరీక్షకైతే పెన్సిల్, స్కేల్, రబ్బర్, జామెంట్రీ బాక్స్ తీసుకెళ్లవచ్చు.పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు స్కార్ఫ్‌లు, మఫ్లర్‌లు, స్టోల్స్, షాల్స్, టోపీలు, రంగుల కళ్ళద్దాలు ధరించరాదు.పాకెట్స్ లేకుండా వదులుగా ఉండే దుస్తులు మాత్రమే ధరించాలి.దుస్తులపై మెటాలిక్స్ అలంకారాలు ఉంటే అనుమతించరు. బూట్లు, మందమున్న చెప్పులు వేసుకోకూడదు.లోహాలతో కూడిన వస్తువులు, ఆభరణాలు, నగలు లేకుండా చూసుకోవాలి. ఉంగరాలు, గాజులు వేసుకోకుంటే మంచిది.

# ముగ్గురు పిల్లలు ఉన్నా పోటీకి అర్హత

వరంగల్, మార్చి 27, తెలంగాణ పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి మె?దలైంది. గ్రామాల్లో ఏ నలుగురు ఓ చూట గూమి కూడినా ఎన్నికల గురించే చర్చించుకుంటున్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీగా పోటీ చేసేందుకు పలువురు ఆశావాహులు సిద్ధమయ్యారు. నోటిఫికేషన్ ఎప్పుడెప్పుడు వస్తుందా..? అని వారు ఎదురు చూస్తున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రచారం కూడా మె?దలుపెట్టారు. కొన్ని గ్రామాల్లో అయితే ప్రత్యేక మేనిఫెస్టోలు, సర్పంచ్ పదవి వేలం పాటలు కూడా నిర్వహిస్తున్నారు. సర్పంచ్, ఎంపీటీసీగా పోటీ చేయాలనుకుంటున్న వారు పల్లెల్లోనే మకాం వేసి ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామాల్లో మంచి, చెడులతో సంబంధం లేకుండా ప్రతి కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మమేకమవుతున్నారు.అయితే ప్రస్తుతం ముగ్గురు పిల్లు ఉన్నవారు స్థానిక సంస్థల్లో పోటీ చేయటానికి అవకాశం లేదు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం.. 1995 తర్వాత ముగ్గురు పిల్లలు ఉంటే స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు అనర్హులు. ఈ నిబంధన చాలా మంది ఆశావాహుల ఆశలపై నీళ్లు చల్లుతోంది. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీగా పోటీ చేయాలనుకుంటున్న నాయకులకు ఇబ్బందిగా మారుతోంది. ఈ నేపథ్యంలో ముగ్గురు పిల్లలు ఉన్నా.. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించడంపై తెలంగాణ ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. గ్రామపంచాయతీలను మున్సిపాలిటీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు సైతం ప్రతిపాదనలు పరిశీలిస్తున్నారు. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు.ముగ్గురు పిల్లలు ఉన్నవారికి పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశంపై ప్రభుత్వం ఆలోచన చేస్తోందని చెప్పారు. ఈ నిబంధనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని బుధవారం అసెంబ్లీలో వెల్లడించారు. శాసనమండలిలో మున్సిపాలిటీ, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును ఆమోదించారు. గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలుగా మార్చేందుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి సీతక్క వెల్లడించారు. పట్టణ ప్రణాళిక కోసమే గ్రామాలను విలీనం చేస్తున్నామని చెప్పారు. ప్రజల అభిప్రాయం మేరకు కలెక్టర్లు పంపించిన ప్రతిపాదనల ఆధారంగా గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలుగా మారుస్తున్నామని సీతక్క వెల్లడించారు. పట్టణ ప్రాంతాల్లో విలీనమైన గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం గురించి కూడా ఆమె మాట్లాడారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బదులుగా వేరే పథకం అమలు చేస్తామని చెప్పారు. దీనిపై ప్రభుత్వం ఆలోచిస్తోందని అన్నారు.కాగా, తెలంగాణలో మె?త్తం 540 మండలాల్లోని 12,966 గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు జరగాల్సి ఉంది. 1,14,620 వార్డులకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికలను నిర్వహించనుంది. అందుకు సంబంధించిన జాబితాను పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే ఎస్ఈసీకి సమర్పించింది. గతేడాది ఫిబ్రవరిలో సర్పంచ్‌ల పదవీ కాలం, జులైలో ఎంపీటీసీల పదవీకాలం ముగియగా.. ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేకాధికారులు పాలనను సాగిస్తున్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఖరారు తర్వాత నోటిఫికేషన్ రిలీజ్ అయ్యే ఛాన్సుంది.

# కల్లలవుతున్న డాలర్ డ్రీమ్స్...

హైదరాబాద్, మార్చి 27, కల్లలవుతున్న డాలర్ డ్రీమ్స్.. ఏ క్షణాన్నయినా ఏ కార్డయినా.. రద్దయే ప్రమాదం..! ఎఫ్1 వీసాదారుల కష్టాలు ఇలా ఉంటే.. ఉద్యోగం చేస్తూ ఊ1ః వీసాలు తీసుకుని స్థిరపడ్డ తెలుగోళ్ల పరిస్థితి మరింత అగమ్యగోచరం. అమెరికాలో జారీ అయ్యే హెచ్1బీ వీసాల్లో 78 శాతం మనోళ్లవే. తర్వాత గ్రీన్‌కార్డు తెచ్చుకోడానికి దీన్ని ప్రధాన ఆధారంగా వాడుకుంటారు. ప్రస్తుతం 3 లక్షల 20 వేల మంది భారతీయులు హెచ్1బీ వీసాతో అమెరికాలో ఉంటున్నారు. కానీ.. ట్రంప్ సెకండ్ టర్మ్ స్టార్టయ్యాక వీళ్లక్కూడా సినిమా కష్టాలు స్టార్టయ్యాయి. ఉద్యోగాలకు భద్రతన్నదే కరువైపోయింది.ఇమ్మిగ్రేషన్ చట్టాలు కఠినతరం, ఊడుతున్న ఉద్యోగాలు, అక్రమ వలసదారుల ఏరివేత, ప్రత్యేక విమానాల్లో పంపివేత, అమెరికా సరిహద్దు గోడ దూకుతూ భారతీయుడి మృతి..! అగ్రరాజ్యంలో మనోళ్ల సినిమా కష్టాలపై ఇలా వరుసబెట్టి వస్తున్న వార్తలకు పరాకాష్ట ఏంటంటే.. అమెరికాలో అప్పుల బాధ తట్టుకోలేక, మానసిక ఒత్తిడి భరించలేక గుడివాడ విద్యార్థి ఆత్మహత్య. మనోళ్ల డాలర్ డ్రీమ్స్ బద్దలైపోతున్నాయనడానికి ఇంతకంటే లైవ్ ఎగ్జాంపుల్ ఇంకేం కావాలి? టౌన్ పక్కకెళ్లొద్దురా.. డౌనైపోతావురా అని నెత్తీనోరూ బాదుకున్నా ఎవ్వరి చెవికీ ఎక్కలేదు. ఏ బంగారు సామీ విన్న పాపాన పోలేదు. మెరికాలో డొనాల్డ్ ట్రంప్ 2.0 పాలనలో దూకుడు, స్పీడ్‌తో ప్రపంచ దేశాలతోపాటు అమెరికన్లు కూడా ఇబ్బంది పడుతున్నారు. ఖర్చు తగ్గింపు పేరుతో అమెరికన్లను, మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ పేరుతో విదేశీయులను ఇబ్బంది పెడుతున్నాడు. అక్రమ వలసదారులను దేశం దాటిస్తున్నారు. ఇమ్మిగ్రేషన్ నిబంధనలు కఠినతరం చేశారు. ఇక ఇప్పుడు వీసాల్లో కోత పెడుతున్నారు. తాజాగా విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనే కల చాలామంది విద్యార్థుల సొంతం. అందులోనూ అమెరికా వంటి అగ్రరాజ్యంలో చదువుకోవాలని ఆశపడేవారు ఎక్కువ. ఏటా ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఈ లక్ష్యంతో అమెరికా బాట పడుతుంటారు. అయితే, గత కొంతకాలంగా అమెరికా ప్రభుత్వం విద్యార్థి వీసాలు (ఈ?1)పై కఠిన వైఖరి అవలంబిస్తూ వీసా జారీల సంఖ్యను గణనీయంగా తగ్గిస్తోంది. 2023?24 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 41% వీసా దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి, ఇది గత దశాబ్దంతో పోలిస్తే దాదాపు రెట్టింపు.అమెరికా విదేశాంగ శాఖ గణాంకాల ప్రకారం, 2023?24లో 6.79 లక్షల ఈ?1 వీసా దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 2.79 లక్షలు (41%) తిరస్కరించబడ్డాయి. 2022?23లో 6.99 లక్షల దరఖాస్తుల్లో 2.53 లక్షలు (36%) ఆమోదం పొందలేదు. దీనికి భిన్నంగా, 2013?14లో 7.69 లక్షల దరఖాస్తుల్లో 1.73 లక్షలు (23%) మాత్రమే తిరస్కరణకు గురయ్యాయి. ఈ గణాంకాలు వీసా తిరస్కరణ రేటు గత పదేళ్లలో రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగిందని స్పష్టం చేస్తున్నాయి.భారతీయ విద్యార్థుల విషయంలోనూ పరిస్థితి ఆందోళనకరంగా మారింది. 2024 తొలి 9 నెలల్లో ఈ?1 వీసాల జారీ 38% తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నాయి. జనవరి నుంచి సెప్టెంబరు వరకు కేవలం 64 వేల మందికి వీసాలు మంజూరయ్యాయి, అంతకుముందు ఏడాది ఇదే కాలంలో ఈ సంఖ్య 1.03 లక్షలుగా ఉంది. కొవిడ్ తర్వాత భారతీయ విద్యార్థులకు వీసాలు ఇంతగా తగ్గడం ఇదే మొదటిసారి.ఇది నాన్?ఇమిగ్రెంట్ వీసా, అమెరికాలో ఫుల్?టైమ్ విద్య కోసం విదేశీ విద్యార్థులకు అనుమతినిస్తుంది. అమెరికా విద్యాసంస్థలు ఏటా రెండు సెమిస్టర్‌లలో (ఆగస్టు?డిసెంబర్, జనవరి?మే) ప్రవేశాలు కల్పిస్తాయి. భారతీయ విద్యార్థులు ఎక్కువగా ఆగస్టు సెమిస్టర్‌లో వెళ్తారు. అయితే, కఠిన వీసా విధానాలతో ఈ కలలు కల్లలవుతున్నాయి. ఈ తిరస్కరణల వెనుక అక్రమ వలసలను అరికట్టడం, వీసా నిబంధనలను కఠినతరం చేయడం వంటి కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో, విద్యార్థులు ఆర్థిక స్థిరత్వం, సరైన డాక్యుమెంటేషన్, చదువు తర్వాత స్వదేశం తిరిగి వెళ్లే హామీని స్పష్టంగా చూపించాల్సి వస్తోంది.అమెరికా టౌన్ మీద మోజు పెంచుకుని.. చదివితే అక్కడే చదవాలని ఉద్యోగం చేస్తే అక్కడే చెయ్యాలని అప్పుడు కన్న డాలర్ డ్రీమ్స్ ఇప్పుడు ఒక్కటొక్కటిగా బద్దలైపోతున్నాయి. ఎదర బతుకంతా చిందరబందరే అని జ్ఞానోదయాలయ్యాక నిద్ర మత్తు వదిలించుకుని కొద్దికొద్దిగా రియాలిటీలోకి వస్తున్నారు. ఇమ్మిగ్రేషన్ చట్టాల్ని చించిపారేసి కొత్తకొత్త రూళ్ల కర్రతో బాదేస్తున్న ట్రంప్ ఐడియాలజీ మనోళ్ల ప్రాణాల మీదికొస్తోంది. అమెరికా ఆశల్లో తేలియాడిన లక్షలాదిమంది భారతీయులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. బెటర్ ఎడ్యుకేషన్, బెటర్ లివింగ్ కండిషన్లు, బెటర్ మనీ, బెటర్ ఆపర్చునిటీస్ కోసం మనోళ్లు ఆశగా చూసే దేశాలు యూకే, యూఎస్. ఆస్ట్రేలియా, కెనడా. ఏటా 13 లక్షల మంది భారతీయులు విదేశాలకు వెళ్తుంటే.. అందులో మన తెలుగువాళ్లే ఎక్కువ.

## ఎస్ ఎల్ బీసీ ప్రమాదానికి మల్లెల తీర్థమే కారణమా...

మహబూబ్ నగర్, మార్చి 27, టన్నెల్ లో ఇరుక్కుపోయిన వారి ఆచూకీ తెలుసుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నెలరోజులుగా అనేక ప్రయత్నాలు చేస్తోంది. వివిధ రాష్ట్రాల సేవలను వినియోగించుకుంది. కేంద్ర బలగాలను కూడా రంగంలోకి దింపింది. అయినప్పటికీ ఇప్పటివరకు కేవలం రెండు మృతదేహాలను మాత్రమే వెలికి తీయగలిగింది. కన్వేయర్ బెల్ట్ కు 50 మీటర్ల దూరంలో ఉన్న ఓ మృతదేహాన్ని మంగళవారం గుర్తించారు. అయితే అతనికి సంబంధించి ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.. కన్వేయర్ బెల్ట్ కు 50 మీటర్ల దూరంలో దుర్వాసన వస్తున్న నేపథ్యంలో రెస్క్యూ బృందాలు తవకాలు జరిపాయి. డి 1, డి 2 చోట కాకుండా.. ఇతర ప్రాంతాల్లో తవ్వకాలు జరపగా మృతదేహం ఆనవాళ్లు లభించాయి. గ్యాస్ కట్టర్ల సహాయంతో కన్వేయర్ బెల్ట్ శిథిలాలను తొలగించారు. మృతదేహాన్ని బయటకి వెలికి తీశారు. ఘటన జరిగిన నెలరోజుల అనంతరం రెండో మృతదేహం లభించడం విశేషం. అయితే చనిపోయిన వ్యక్తి ఎవరనేది తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాగర్ కర్నూల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. టన్నెల్ కూలిపోయిన సంఘటన గత నెల 22న జరిగింది. అందులో 8 మంది చిక్కుకున్నారు. వారిని కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం ఆర్మీ, ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ టి ఆర్ ఎఫ్, సింగరేణి, ర్యాట్ హోల్ మైనర్స్, కేరళ కెడావర్ డాగ్ స్క్వాడ్ సేవలను వినియోగించుకుంది. ఇక సరిగ్గా 15 రోజుల క్రితం గురుప్రీత్ సింగ్ అనే కార్మికుడి మృత దేహం లభ్యమైంది. అప్పటినుంచి తవ్వకాలు చేపడుతున్నప్పటికీ మొన్నటి వరకు ఎటువంటి పురోగతి లభించలేదు. ఇక సోమవారం లో రెస్క్యూ ఆపరేషన్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులు, మంత్రులతో సమీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆ సమీక్షలో టన్నెల్ పైకప్పు బలహీనంగా ఉందని.. అది ఏ క్షణమైనా కూలిపోతుందని ముఖ్యమంత్రి దృష్టికి అధికారులు,మంత్రులు తీసుకెళ్లారు. ప్రమాదానికి కారణం శ్రీశైలం ప్రాజెక్టు కాదని.. మల్లెలతీర్థం జలపాతమే కారణమని నీటి రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. మల్లెల తీర్థం జలపాతం నీరు ఊటనీరుగా మారి.. సొరంగం పై కప్పు కూలడానికి కారణమైందని చెబుతున్నారు. దేవాదుల ప్రాజెక్టును చలివాగుండం చేసిన విషయం తెలిసిందే. అలాగే మల్లెల తీర్థం కూడా కూలడానికి కారణమైందని తెలుస్తోంది. నిమిషానికి 3,000 లీటర్ల ఊట వస్తోందని.. ఇక్కడి నుంచి వచ్చే ఊట శ్రీశైలం ప్రాజెక్టు కాదని.. మొదటిదాకా శ్రీశైలం ప్రాజెక్టు వల్లే ఊట వస్తోందని వాదనలు ఉండేవని.. తమ పరిశీలనలో మల్లెల తీర్థం వల్లే ఊట వస్తోందని తేలిందని సాగునీటి రంగ నిపుణులు చెబుతున్నారు.

## కేసుల ఉచ్చులో మాజీలు

హైదరాబాద్, మార్చి 27, కేసులు.. బెయిల్‌లు.. కోర్టులు.. పిటీషన్లు.. ఇప్పుడు బీఆర్ఎస్ లో ఎవరినీ కదిలించినా ఇవే మాటలు. పార్టీ అగ్రనాయకులైన కేసీఆర్, కేటీఆర్ అరెస్టు తప్పదని కాంగ్రెస్ నేతలతో పాటు ప్రభుత్వంలోని పెద్దలు తరచూ ప్రకటనలు చేస్తున్నారు. ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవిత జైలు జీవితాన్ని గడిపి బెయిల్ పై బయటికి వచ్చారు. ఆ పార్టీకి, ఆ కుటుంబానికి ఎంతో దగ్గరగా ఉన్న నిజామాబాద్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేల అరెస్టు, ఆస్తుల జప్తుపై ఇప్పుడు జోరుగా ప్రచారం జరుగుతోంది.సీఎంఆర్ ధాన్యాన్ని దారి మళ్లించి పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడినట్లు బోధన్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌పై రెవెన్యూ రికవరీ యాక్టు నమోదు అయింది. నేడో రేపో ఆయన ఆస్తులను అటాచ్ చేసుకునే అవకాశం ఉందట. ఇప్పటికే షకీల్ పరారీలో ఉన్నారు. సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టించారని 2024 ఫిబ్రవరి లో ఆయనపై కోటగిరి పోలీస్ స్టేషన్ లో క్రిమినల్ కేసు నమోదైంది. ఆ కేసు విచారణ జరగకముందే షకీల్ దుబాయికి చెక్కేశారు. ఆ తరువాత అతడి కొడుకు రాహేల్‌పై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ లో హిట్ అండ్ రన్ కేసు నమోదు కాగా, కేసును తారుమారు చేసేందుకు యత్నించారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ కేసు విచారణ జరుగుతుండగానే రాహేల్ కూడా గల్ఫ్ పరారయ్యాడు.ఆర్మూర్‌కి ప్రాతినిధ్యం వహించిన మరో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి జైలుకు వెళ్లకతప్పదనే అభిప్రాయం వ్యక్తమవుతోందట. రంగారెడ్డి జిల్లా ఈర్లపల్లిలో 20 ఎకరాల భూ ఆక్రమణకు సంబంధించిన కేసులో జీవన్ రెడ్డి తల్లి రాజుబాయి, భార్య రజితకు హై కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేయగా, జీవన్ రెడ్డి బెయిల్ పిటిషన్ ను కొట్టివేసింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందే దామోదర్ రెడ్డి అనే వ్యక్తి తన భూమిని జీవన్ రెడ్డి ఆక్రమించారని కేసు పెట్టారు. తాను నిర్మించిన ఫంక్షన్ హాలును కూల్చివేశారని, తనను ఆయుధాలతో బెదిరించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం మారిన తరువాత ఆర్మూర్‌లో జీవన్‌రెడ్డికి చెందిన జీవన్ మాల్‌ను సైతం అధికారులు సీజ్ చేశారు. భారీ మొత్తంలో బకాయిలు పడి, చెల్లించడం లేదని విద్యుత్ తదితర శాఖల అధికారులు చర్యలకు ఉపక్రమించారు.ప్రజా ప్రతినిధులుగా పనిచేసిన బీఆర్ఎస్ నేతలు అక్రమ దందాలకు పాల్పడటం తీవ్ర విమర్శల పాలవుతోంది. గత ప్రభుత్వ హయంలో ఏం చేసినా నడుస్తుందిలే అన్నట్లు కొందరు నాయకులు వ్యవహరించారు. ఉన్న పదవి కోల్పోయి పార్టీ అధికారం కోల్పోయే సరికి మాజీ ఎమ్మెల్యేల బాధితులు న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కుతున్నారు. వారి వల్ల ఆపద ఉందని తమ కంప్లైంట్లలో పేర్కొంటున్నారు. దాంతో గులాబీ నేతలకు వరుసగా కేసుల చట్రం బిగుస్తోందిప్పుడు.

## పోలీసులకు చిక్కిన లేడీ డాన్

హైదరాబాద్, మార్చి 27, గంజాయిని సరఫరా చేస్తూ ఒక లేడీ డాన్ మూడు రాష్ట్రాలను ముప్పుతిప్పలు పెడుతుంది. చివరకు హైదరాబాద్ ఎక్సైజ్ పోలీసులు లేడీ డాన్ సంగీత సాహును అరెస్ట్ చేశారు. ఒడిశాకు చెందిన సంగీత సాహు గంజాయిని అనేక మందికి సరఫరా చేస్తూ లక్షల రూపాయలను ఆర్జించారు. నాలుగేళ్ల నుంచి ఈ గంజాయి వ్యాపారంలోకి దిగిన లేడీ డాన్ సంగీత సాహు ఒడిశాతో పాటు తెలంగాణ రాష్ట్రాలలో అనేక మందికి గంజాయిని సరఫరా చేస్తుంది. రెండు చేతులా సంపాదిస్తుంది. పోలీసులకు చిక్కకుండా ఇన్నాళ్లు తప్పించుకుంది. గతంలో అనేక సార్లు సంగీత సాహు పోలీసులకు రికార్డులకు ఎక్కినప్పటికీ ఆమెపై పోలీసులు ఒక కన్నేశారు. ఏపీ, తెలంగాణ, ఒడిశా రాష్ట్రాల్లోని గంజాయి వ్యాపారులతో టచ్ లో ఉండి వారికి సరఫరా చేస్తూ లక్షలు సంపాదిస్తూ విలాసవంతమైన జీవితానికి అలవాటుపడింది. ఒడిశా రాష్ట్రంలోని కుర్ధా జిల్లాలోని కాళీకోట్ గ్రామానికి చెందిన సంగీత సాహు భువనేశ్వర్ కు దగ్గరగా ఉండటంతో ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యాపారులతో సులువుగా గంజాయి వ్యాపారాలను యధేచ్ఛగా నిర్వహిస్తుంది. పోలీసుల కళ్లు కప్పి తప్పించుకుతిరుగుతూ వారిని ముప్పు తిప్పలు పెడుతుంది. అనేక మార్గాల ద్వారా గంజాయిని సరఫరా చేస్తూ వెంటనే తన అనుచరుల ద్వారా డబ్బును తెప్పించుకోవడం సంగీత సాహుకు అలవాటు. ఈ విషయం తెలిసిన పోలీసులు, ఎక్సైజ్ శాఖ సంగీత సాహు కార్యకలాపాలపై ఒక కన్నేసి ఉంచారు. వివిధ రాష్ట్రాల గంజాయి వ్యాపారులతో ఫోన్ లోనే బేరాలు మాట్లాడుకుని వారికి యధేచ్ఛగా సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు అయితే తాజాగా హైదరాబాద్ లోని ధూల్ పేట్ లో గంజాయి వ్యాపారులకు 41.3 కేజీల గంజాయిని సరఫరా చేస్తూ సంగీత సాహు పట్టుబడటంతో ఈమె వెలుగులోకి వచ్చింది. ధూల్ పేట్ లో కొందరు వ్యాపారులకు గంజాయిని సరఫరా చేసినట్లు తెలియడతో పాటు గంజాయి విక్రయిస్తూ పట్టుబడిన నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు ఆమెపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఒక్క హైదరాబాద్ నగరంలోనే సంగీత సాహుపై ఐదు కేసులు నమోదయ్యాయి. ఇక మిగిలిన రాష్ట్రాల్లో కూడా అనేక కేసులున్నాయి. అయితే సంగీత సాహును అరెస్ట్ చేయడానికి ఒడిశాకు వెళ్లిన ఎక్సైజ్ శాఖ పోలీసులు అక్కడి పోలీసుల సహకారంతో అరెస్ట్ చేసి నగరానికి తీసుకు వచ్చారు. సోషల్ మీడియాలో వీడియోలు పోస్టులు చేస్తూ గంజాయి వ్యాపారాన్ని యధేచ్ఛగా నిర్వహిస్తున్న ఈ కిలాడీ లేడీ ఎట్టకేలకు కటకటాలపాలయింది.

## ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం ...

### ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్

పత్తికొండ మార్చి 27, పత్తికొండ నియోజకవర్గంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ అన్నారు. పత్తికొండ నియోజకవర్గంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ అన్నారు. కర్నూలు జిల్లా పత్తికొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్. పత్తికొండ నియోజకవర్గం పరిధిలోని తుగ్గలి, మద్దికేర, పత్తికొండ మండలాల నుండి వివిధ సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ కు వినతి పత్రాలు సమర్పించారు. గ్రామాలలోని వివిధ సమస్యలపై అర్జీలు రాసుకున్న ప్రజలు ఎమ్మెల్యేకు తెలియజేసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అర్జీలను సకాలంలోనే పరిష్కరిస్తామని అన్నారు. ఈ వేసవి కాలంలో పత్తికొండ నియోజకవర్గం లో తాగునీటి సమస్య రాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని అన్నారు. తాగునీటి పైప్లైన్ సరిగా లేక తాగునీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదురుకుంటున్నారని అన్నారు. అధికారులు రాబోయే పండుగ ను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు

## పడకేసిన రియల్ ఎస్టేట్




హైదరాబాద్, మార్చి 27, మనదేశంలో స్థిరాస్తి వ్యాపారంలో ముంబై, ఢిల్లీ, బెంగళూరు, నాగ్ పూర్, లక్నో వంటి నగరాలు ముందు వరుసలో ఉంటాయి. ఈ ప్రాంతాలలో భారీగా స్థిరాస్తి వ్యాపారం జరుగుతూ ఉంటుంది. దేశం మొత్తంలో ఇక్కడే ఎక్కువగా రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా ఉంటుంది. అయితే ఈ నగరాలలో ముంబై తరహాలో హైదరాబాదులో రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగుతూ ఉంటుంది. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించడం.. హైదరాబాదులో బహుళ కంపెనీలు ఏర్పాటు కావడంతో రియల్ ఎస్టేట్ గత కొన్ని సంవత్సరాలుగా అంచనాలకు మించి ఎదుగుతోంది. ఇదే సమయంలో వర్షాలు వచ్చినప్పుడు హైదరాబాద్ నగరంలో అనేక కాలనీలు నీట మునిగిపోతున్నాయి. రోడ్లు మొత్తం జలమయం అవుతున్నాయి. భూములకు ధర విపరీతంగా పెరగడంతో హైదరాబాద్ నగరంలో ఉన్న చెరువులు మొత్తం కబ్జాకు గురయ్యాయి. నాలాలు నామరూపాలను కోల్పోయాయి. దీంతో హైదరాబాద్ నగరంలో వర్షాలు వస్తే చాలు కాలనీలకు కాలనీలు నీట మునిగిపోతున్నాయి. అయితే ఈ పరిస్థితిని నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా అనే వ్యవస్థను తెరపైకి తీసుకువచ్చింది. అంతేకాదు ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో పారిన మూసీ నదిని ప్రక్షాళన చేయాలని భావించింది. దీనికి భారీగా నిధులు కేటాయించింది. హైడ్రా ఆక్రమణకు గురైన చెరువులను సంరక్షించే బాధ్యతను భుజాలకు ఎత్తుకుంది. ఇందులో కొన్ని ఆరోపణలు వినిపించినప్పటికీ.. హైడ్రా ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. చెరువుల్లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను నేలమట్టం చేస్తోంది. కొన్ని విషయాలలో హైడ్రా వ్యవహరిస్తున్న తీరు ఆరోపణలకు కారణమవుతున్నప్పటికీ.. ప్రభుత్వం ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. హైడ్రాకు ఇంకా మరిన్ని అధికారాలు కట్టబెట్టే ప్రయత్నం చేస్తోంది.హైడ్రా వల్ల హైదరాబాద్ మహానగరంలో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని.. ఇప్పట్లో పుంజుకునే అవకాశం లేదని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటిదాకా ఇలాంటి ఆరోపణలు భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ మాత్రమే చేశాయి. అయితే తొలిసారిగా ఎంఐఎం కూడా ఈ పల్లవి అందుకుంది. ఎంఐఎం ఎమ్మెల్యే అసదుద్దీన్ ఓవైసీ శాసనసభ వేదికగా ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. " హైడ్రా అనే వ్యవస్థను తెరపైకి తీసుకొచ్చారు. దీనివల్ల ఆక్రమణలు తొలగింపు మాట ఏమిటో గాని.. హైదరాబాద్ లోని రియల్ ఎస్టేట్ మొత్తం కుప్పకూలిపోయింది. ఇప్పట్లో తిరిగి లేచే అవకాశం లేదు. మూసి ప్రక్షాళనను విషయాన్ని తెరపైకి తీసుకొచ్చారు. దానిని ఎప్పుడు బాగు చేస్తారో తెలియదు. హైదరాబాద్ నగరంలో ఒకప్పుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా ఉండేది. ఇప్పుడు మాత్రం పూర్తిగా తగ్గిపోయింది. దీనికి ప్రధాన కారణం ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రానే. పరిస్థితి ఇలానే కొనసాగితే తెలంగాణ రాష్ట్రానికి ఆదాయం పూర్తిగా తగ్గుతుంది. అప్పుడు పథకాలకు.. ఇతర వాటికి డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారో ప్రభుత్వానికి తెలియాలని" అసదుద్దీన్ ఓవైసీ వ్యాఖ్యానించారు. అయితే అసదుద్దీన్ చేసిన వ్యాఖ్యలను భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా విభాగం తెగ ప్రచారం చేస్తోంది. అయితే అసదుద్దీన్ కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న ఫాతిమా కాలేజీని చెరువులో నిర్మించారని.. దానిని పడగొట్టేందుకు హైడ్రా ప్రయత్నిస్తుండగా.. ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు మండిపడుతున్నారు. అయితే ఈ విద్యా సంవత్సరం వరకే ఫాతిమా కాలేజీకి అనుమతి ఇవ్వడం.. తదుపరి విద్యా సంవత్సరంలో దానిని పడగొడతారని తెలుస్తోంది.

## బోయపల్లిలో హైడ్రా కూల్చివేతలు

రంగారెడ్డి మార్చి 27, (న్యూస్ పల్స్)బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోయపల్లి ఎన్ క్లివ్ లో రోడ్డుని ఆక్రమించి అక్రమంగా క్రికెట్ ఇండోర్ కోర్ట్ నిర్మించడంతో హైడ్రా ఆధ్వర్యంలో ఆక్రమించిన క్రికెట్ కోర్ట్ స్థలాన్ని కూల్చివేసారు. అడ్డుకున్న వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. కాలనీ వాసులు హైడ్రాకు ఫిర్యాదు చేయడంతో అధికారులు రంగంలోకి దిగారు. స్థానిక టిఆర్ఎస్ నాయకుడు మాజీ కార్పొరేటర్ భర్త బోయపల్లి శేఖర్ హైడ్రాధికారులపై దాడికి ప్రయత్నం చేసాడు.

కూల్చివేతలు అడ్డుకున్నాడు. 1982లో వెంచర్ చేసి సగానికి పైగా ప్లాట్లు విక్రయించారు. విక్రయించని ప్లాట్ లకు సంబంధించిన కాలనీకి ప్రధానమైన మూడు రోడ్లను కబ్జాలు చేసి ప్రైవేటు క్రికెట్ స్టేడియంలో ఏర్పాటు చేసారు. వెంచర్ ప్లాట్లు కొన్న కాలనీవాసులకు రోడ్డు వదలకపోవడంతో బోయపల్లి ఎంక్లేవ్ కాలనీవాసులు హైడ్రాను ఆశ్రయించారు.

## భద్రాచలం కొత్త డిజైన్స్ రెడీ...

ఖమ్మం, మార్చి 27, )భద్రాచలం ఆలయ నూతన డిజైన్లు విడుదల అయ్యాయి. ఈ డిజైన్లు ఆకట్టుకునేలా ఉన్నాయని భక్తులు అంటున్నారు. భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి గత బీఆర్ఎస్ సర్కార్ మాస్టర్ ప్లాన్ రూపొందించింది. ఆనంద్‌సాయి కొన్ని డిజైన్లను రూపొందించారు. ఆలయ అభివృద్ధిపై ఈ కొత్త డిజైన్లను ప్రభుత్వం విడుదల చేసింది.మాడ వీధుల విస్తరణ, ఇతర పనులకు ప్రభుత్వం రూ.60 కోట్లను మంజూరు చేసింది. మాడ వీధుల విస్తరణలో భాగంగా ఇళ్లు, భూములను కోల్పోతున్న వారిని రెవెన్యూ, దేవస్థానం అధికారులు గుర్తించగా.. 45 మందికి రూ.34 కోట్లు పరిహారం అందించాల్సి ఉంది.సీతారాముల

కల్యాణోత్సవ ఆహ్వాన పత్రికను అధికారులు హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా భూసేకరణ, సర్వే వివరాల గురించి సీఎం రేవంత్ ఆరా తీశారు. నష్టపరిహారం విడుదల కావాల్సి ఉందని మంత్రి తుమ్మల చెప్పారు. ఇటీవల భద్రాచలం పర్యటనకు వచ్చిన మంత్రి పొంగులేటి సైతం.. రెండు, మూడు రోజుల్లో భూ నిర్వాసితుల పరిహారం అందుతుందని ప్రకటించారు. మంగళవారం రూ.34 కోట్లు విడుదల చేయగా.. ఏళ్ల తరబడి స్థానికులు, భక్తులు ఎదురుచూస్తున్న భద్రగిరి అభివృద్ధికి తొలి అడుగు పడినట్లయింది. ఈ మేరకు 45 మంది నిర్వాసితులతో ఆర్డీవో సమావేశమై నిరభ్యంతర పత్రాలు స్వీకరించారు.వీరికి బుధవారం నష్టపరిహారం చెక్కులను ఇచ్చే అవకాశముంది. శ్రీరామనవమి రోజు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిపించేలా సన్నాహాలు చేస్తున్నారు అధికారులు.

## బాప్టిస్ట్ చర్చ్ లో పాస్టర్ పగడాల ప్రవీణ్ భౌతిక దేహం

సికింద్రాబాద్..మార్చి 27, )ఇటీవల అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన పాస్టర్ పగడాల ప్రవీణ్ భౌతిక కాయాన్ని సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో సందర్శకుల అభిమానుల సందర్శనార్థం ఉంచారు. సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ కు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున పాస్టర్లు తరలివచ్చి తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ మరణం క్రైస్తవ లోకానికి తీరని లోటని అన్నారు. అనుమానాస్పద స్థితిలో ఆయన మృతి చెందడం క్రైస్తవ సమాజాన్ని తీవ్రంగా కలచివేసిందని అన్నారు. కొంతమంది మతోన్మాద శక్తులు ఆయనను హతమార్చాయని ఆరోపించారు. సువార్త చెప్పేందుకు వెళ్తున్న ఆయనపై దాడి చేసి హతమార్చి రహదారి ప్రమాదంగా చిత్రీకరించారని ఆరోపించారు. ఇలాంటి ఘటనల మూలంగా దేశంలో శాంతి భద్రతలు దెబ్బ తినడంతో పాటు క్రైస్తవులకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. వెంటనే బాధ్యులపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకొని పగడాల ప్రవీణ్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ తెలుగు రాష్ట్రాల పాస్టర్లు డిమాండ్ చేశారు.

## మైనింగ్ అక్రమాలపై 76 పేజీల నివేదిక

కర్నూలు, మార్చి 27,వైసీపీ హయంలో ఆంధ్రప్రదేవ్ డిజిటల్ కార్పొరేషన్‌లో భారీగా అక్రమాలు జరిగినట్టు విజిలెన్స్ శాఖ విచారణలో గుర్తించారు. దర్యాప్తు నివేదిక ప్రభుత్వానికి చేరింది. అక్రమాలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు చట్టపరమైన చర్యలకు ఉపక్రమించాలని విజిలెన్స్ సిఫార్సు చేసింది.వైసీపీ ప్రభుత్వ హయంలో ఏపీ డిజిటల్ కార్పొరేషన్‌లో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ నివేదిక ప్రభుత్వానికి చేరింది. నాటి వీసీ ఎండీ వాసుదేవరెడ్డితో పాటు అక్రమాలకు బాధ్యులైన ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వానికి నష్టం కలిగించిన వారిపై న్యాయపరమైన చర్యలతో పాటు క్రమశిక్షణ చర్యలకు కమిషన్ సిఫార్సు చేసింది.ఏపీ డిజిటల్ కార్పొరేషన్‌లో లేని ఉద్యోగులకు జీతాల చెల్లింపు మొదలుకుని ప్రతి వ్యవహారంలో అక్రమాలు జరిగినట్టు విజిలెన్స్ గుర్తించింది. ఫలితంగా నాలుగేళ్లలో దాదాపు రూ.171 కోట్ల రుపాయల దుర్వినియోగం అయ్యాయని వాటిలో రూ.139 కోట్ల రుపాయలు ఇప్పటికే చెల్లింపులు జరిపినట్టు నివేదికలో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సీఐడీ, ఏసీబీతో దర్యాప్తు జరపాలని విజిలెన్స్ నివేదిక పేర్కొంది.ఏపీ డిజిటల్ కార్పొరేషన్‌లో కోట్లాది రుపాయల దుర్వినియోగమైనట్టు తేలడంతో ఏపీ డిజిటల్ కార్పొరేషన్ వీసీ ఎండీగా వ్యవహరించిన చిన్న వాసుదేవరెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా విజిలెన్స్ సిఫార్సు చేసింది.వీడియో కంటెంట్ తయారీ పేరుతో భారీగా డబ్బు దుర్వినియోగం చేశారని ఇందుకు బాధ్యులైన ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ సిఫార్సు చేసింది. డేటా మోటిఫ్ డిజిటల్ మీడియా, జిపిఆర్ పబ్లికేషన్స్, డెక్కన్ మీడియా, సాయి నందిని టెక్నో క్రియేషన్స్, షాలోక్ ఎంటర్‌టైన్‌మెంట్స్, అవిసా మీడియా ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ సాయి అడ్వర్‌టైజింగ్, ఆర్‌ఆర్ మీడియా అడ్వర్‌టైజింగ్, త్రీ అటమ్ లీవ్స్ సంస్థలు మోస పూరితంగా ప్రభుత్వానికి నష్టం వాటిల్లేలా చేశారని విజిలెన్స్ నివేదిక ఆరోపించింది.డెక్కన్ మీడియా, త్రీ అటమ్ లీవ్స్ స్టోరీ టెల్లింగ్ సంస్థలు జిఎస్టీ ఎగవేతలకు పాల్పడ్డారని, నగదు చెల్లింపుల్లో జరిగిన అక్రమాలను సరి చేయాలని విజిలెన్స్ నివేదికలో సిఫార్సు చేశారు. ఏపీడీసీ కార్యకలాపాలపై పూర్తి స్థాయిలో సీఐడీ, ఏసీబీ దర్యాప్తు జరపాలని విజిలెన్స్ నివేదిక అభిప్రాయపడింది.ఏపీడీసీలో జరిగిన అక్రమాలకు అప్పటి వీసీ ఎండీ చిన్న వాసుదేవరెడ్డి బాధ్యుడని విజిలెన్స్ నివేదిక పేర్కొంది. ఐ డ్రీమ్ వ్యవస్థాపకుడైన చిన వాసుదేవరెడ్డి ఐపాక్, ఐ డ్రీమ్ ఉద్యోగులను ఏపీడీసీలో ఉద్యోగులుగా చూపినట్టు విజిలెన్స్ నివేదిక పేర్కొంది. అనుభవం, అర్హతలు లేని వారిని ఉద్యోగులుగా నియమించడంలో వాసుదేవ రెడ్డి కీలకంగా వ్యవహరించారని విజిలెన్స్ ఆరోపించింది. లేని సంస్థలకు చెల్లింపులు జరపడం ద్వారా రూ. 37.20కోట్లను ఖర్చు చేసి ప్రభుత్వానికి నష్టం కలిగించారని పేర్కొంది. డేటా మోటిఫ్, జిపిఆర్ పబ్లికేషన్స్, డెక్కన్ మీడియా, సాయి నందిని క్రియేషన్స్, త్రీ ఆటమ్ లీవ్స్, అవిసా మీడియా, సాయి అడ్వర్టైజింగ్, షాలోక్ ఎంటర్‌టైన్‌మెంట?, ఆర్‌ఆర్ మీడియా సంస్థలకు లబ్ధి చేకూర్చినట్టు పేర్కొన్నారు.ఏపీడీసీలో అక్రమాలను చూసి చూడనట్టు వదిలేసినందుకు, అర్హత లేని వారిని ఉద్యోగాల్లో నియమించినందుకు.. సెలక్షన్ కమిటీలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై లీగల్ యాక్షన్‌తో పాటు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేశారు.వీరిలో ఐ అండ్ పీఆర్ కమిషనర్ విజయ్‌కుమార్ రెడ్డి, ఏపీఎస్ఎఫ్ఎల్ సభ్యుడు ఐఆర్ఏఎస్ అధికారి మధుసూదన్ రెడ్డి, కె.హేమచంద్రారెడ్డి, పి.ప్రతాప్, ఐ అండ్ పీఆర్ సీఈ ఓ.మధుసూదన, చీఫ్ డిజిటల్ డైరెక్టర్ బ్రహ్మానంద పాత్ర, ఏపీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ ఉద్యోగి మోతీలాల్ నాయక్, బి.నాగేశ్వరరావు. రాధాకృష్ణ, రామసుబ్బయ్య, జి.వి రామకృష్ణా రావు, ఏవీసుబ్బారెడ్డి, భూమిరెడ్డి శ్రీ వర్ధన్ రెడ్డి, పాలేశ్వరరావు, గంగవరపు సుధీర్ కుమార్, దీపిక పొన్నకంటి, శశికృష్ణ పొన్నకంటి, తాడుక అరవింద్, చెన్ను మౌనిక, నాగ భూషన్ రెడ్డి, త్రీ అటామ్ లీవ్స్ సంస్థలపై న్యాయపరమైన చర్యలకు సిఫార్సు చేశారు.76 పేజీల నివేదిక?డిజిటల్ కార్పోరేషన్ పేరుతో రూ.171.9 కోట్లను ఖర్చు చేయగా వాటిలో రూ.139.28కోట్లను విడుదల చేశారు. ఏపీడీసీలో జరిగిన అక్రమాలపై 76 పేజీల నివేదికను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ ప్రభుత్వానికి అందచేసింది. యాత్ర 2 సినిమాలో నటించిన మళయాళ నటుడు మమ్ముట్టికి కూడా రూ.50లక్షల రుపాయలు ఏపీడీసీ నుంచి చెల్లింపులు జరిపినట్టు విజిలెన్స్ నివేదికలో పేర్కొన్నారు. వీడియో కంటెంట్ తయారీ పేరుతో భారీగా నిధులను మళ్ళించారు. తాత్కలిక ఉద్యోగులుగా చేరిన వారిలో కొందరికి అనూహ్య ప్రయోజనాలు చేకూర్చినట్టు నివేదిక పేర్కొంది. న్యాయమూర్తులను దూషించిన కేసులో సీబీఐ అరెస్ట్ చేసిన నిందితులకు కూడా ఏపీడీసీలో ఉద్యోగులుగా కొనసాగినట్టు విజిలెన్స్ గుర్తించింది.

## ప్రవీణ్ మృతికి ఆ రెడ్ కారే కారణమా...



రాజమండ్రి, మార్చి 27, తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం శివారు కొంతమూరు వద్ద వద్ద పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ చనిపోయి కనిపించడం తెలుగు రాష్ట్రాలను షేక్ చేస్తోంది. ప్రవీణ్‌ది రోడ్డు ప్రమాదమని అనుకున్నప్పటికీ పాస్టర్లు మాత్రం ఇది హత్యగా అనుమానిస్తున్నారు. అందుకే ఈ కేసు చాలా సీరియస్ అయింది. ప్రభుత్వం కూడా సమగ్ర విచారణకు ఆదేశించింది. ప్రవీణ్ మృతిపై సమగ్ర దర్యాప్తు చేస్తున్న పోలీసులు వివిధ కోణాల్లో కేసు విచారణ చేస్తున్నారు. అర్ధరాత్రి వేల చనిపోయినట్టు గుర్తించిన పోలీసు?ల ఆ టైంలో ఏం జరిగిందో తెలుసుకుంటున్నారు. కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ నేతృత్వంలో ఇద్దరు సీఐలు, ఎస్సైలతో కూడిన టీం ఈ కేసును దర్యాప్తు చేస్తోంది. ఇప్పటి వరకు జరిగిన విచారణలో కీలకమైన ఆధారాలు సేకరించారు. ఇంకా ఎవరి వద్దైనా ఆధారాలు ఉంటే పోలీసులకు అందివ్వాలని విజ్ఞప్తి చేశారు. కొవ్వూరు టోల్ గేట్ సమీపంలో ప్రవీణ్ టూవీలర్‌పై వెళ్తున్న సీసీటీవీ ఫుటేజ్ లభించింది. వాటి ఆధారంగా కేసును ఎనలైజ్ చేసిన పోలీసులు రాత్రి సోమవారం రాత్రి 11.43 గంటలకు ప్రమాదం జరిగినట్టు అనుమానిస్తున్నారు. టోల్ గేట్ నుంచి 11.31 నిమిషాలకు బయల్దేరిన తర్వాత ప్రమాదం జరిగిన 11. 43 నిమిషాల మధ్య ఏం జరిగిందనేది ఇప్పుడు కేసులో కీలకం. ఈ టోల్‌గేట్‌ను దాటుకొని ప్రవీణ్ వెళ్లిన వాహనంతోపాటు మరికొన్ని వాహనాలు అదే టైంలో అటుగా వెళ్లాయి. ఐదు వాహనాల్లో ఓ రెడ్ కలర్ కారు కూడా ఉంది. అది ప్రవీణ్ టూతోపాటే ముందుకు మూవ్ అయింది. ఇప్పుడు పోలీసులు ఆ కారుపై కూడా ఫోకస్ పెట్టారు. ఆ కారులో ఎవరు ప్రయాణించారు. మిగతా వాహనాలపై కూడా దృష్టి పెట్టారు. ప్రవీణ్ కుమార్ ఫోన్ కాల్‌డేటాను కూడా పోలీసులు ఎనాలసిస్ చేస్తున్నారు. ఆఖరి కాల్ రామ్మోహన్ ఆర్‌జేవైకి వెళ్లిందని పోలీసులు చెప్పారు. డెడ్‌బాడీ గురించి తెలిసిన తర్వాత ఆఖరి ఫోన్‌కాల్ చేసిన వ్యక్తికే ఫోన్ చేసి రప్పించారు. రామ్మోహన్ అతని భార్య వచ్చారు. వచ్చిన తర్వాత డెడ్‌బాడీ ప్రవీణ?కుమార్‌ది అని అన్నారు. విషయాన్ని కుటుంబ సభ్యలకు చేరవేశారు. హైదరాబాద్‌కు చెందిన పాస్టర్ ప్రవీణ్‌కుమార్ తెలుగు రాష్ట్రాల్లోనే పెను సంచలనంగా మారింది. హైదరాబాద్ నుంచి వచ్చిన కుటుంబ సభ్యులు అనుమాస్పద మృతిగా కేసు పెట్టారు. ఓవైపు కుటుంబ సభ్యులు, మరోవైపు పాస్టర్ల డిమాండ్‌తో ఈ కేసులో సమగ్ర దర్యాప్తునకు ప్రభుత్వం ఆదేశించింది. కుటుంబ సభ్యల సమక్షంలోనే పోస్టుమార్టం కూడా పూర్తి చేశారు. ప్రస్తుతానికి పోలీసులు విచారిస్తున్నప్పటికీ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎగ్జిక్యూటివ్ మేజిజస్ట్రేట్‌తో దర్యాప్తు చేయనున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. మృతదేహం తీసుకెళ్లకుండానే పాస్టర్లు ఆందోళన చేపట్టారు. దీనిపై చాలా అనుమానాలు ఉన్నాయని ప్రభుత్వం, అధికారుల నుంచి స్పష్టమైన సమాధానం రావాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న వారిని, కుటుంబ సభ్యులను ఒప్పించి డెడ్‌బాడీని హైదరాబాద్‌కు తరలించారు. ప్రవీణ్ మరణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, హోంమంత్రి అనితగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కచ్చితంగా ఇది హత్య అయితే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## లిక్కర్ స్కామ్ డొంక కదులుతోంది...

రాజమండ్రి, మార్చి 27, వైసీపీ అధినేత జగన్ కు లిక్కర్ స్కామ్ మెడకు చుట్టుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. లిక్కర్ స్కామ్ లో దాదాపు నాలుగు వేల కోట్ల రూపాయల మేరకు కుంభకోణం జరిగినట్లు నరసరావుపేట పార్లమెంటు సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు లోక్ సభలో ప్రస్తావించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ స్కామ్ పై వేగంగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తుంది. లిక్కర్ స్కామ్ పై సీబీఐ విచారణకు ఆదేశించాలని కోరాలా? లేక సిట్ ను ఏర్పాటు చేసి విచారణ చేయించాలా? అన్న దానిపై చంద్రబాబు నేడో, రేపో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఈరోజు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలసి చర్చించడం కూడా దీనికి ప్రాధాన్యత లభించింది. గత జగన్ హయాంలో వైసీపీ ప్రభుత్వమే లిక్కర్ షాపులను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించింది. లిక్కర్ షాపులను నిర్వహించడమే కాకుండా కేవలం నగదు లావాదేవీలను మాత్రమే అనుమతించింది. ఐదేళ్ల పాటు డిజిటల్ లావాదేవీలను అనుమతించకపోవడంతో అప్పటి కూటమి పార్టీల నేతలు కూడా లిక్కర్ లో భారీగా స్కామ్ జరిగినట్లు ఆరోపించారు. ఎన్నికలకు ముందు విమర్శలు చేశారు. నగదును మందుబాబుల నుంచి వసూలు చేసి వైసీపీ అగ్రనేతల ఇళ్లకు వెళ్లాయన్న ఆరోపణలు కూడా చేశారు. ఇదే సమయంలో లిక్కర్ దుకాణంలో అప్పుడు ప్రయివేటు సిబ్బందిని నియమించడంతో పాటు వారు వసూలు చేసిన డబ్బులు ఎక్కడకు వెళ్లాయన్న దానిపై విచారణ ప్రారంభం కానుంది. అయితే ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాత్రం దుబాయ్ కు నాలుగు వేల కోట్ల రూపాయలు మద్యం ద్వారా వచ్చిన డబ్బులు పంపారని, మనీలాండరింగ్ కు పాల్పడ్డారంటూ ఆరోపణలు చేయడమే కాకుండా కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలసి ఈడీ దర్యాప్తునకు ఆదేశించాలని ఆయన కోరడంతో ఇప్పుడు ఈడీ, సీబీఐ చేత దర్యాప్తు చేయించుతారా? లేక రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యేకంగా సిట్ ను ఏర్పాటు చేసి విచారణ చేపట్టి చర్యలు చేపడుతుందా? అన్నది నిర్ణయం జరగకపోయినా రెండు మూడు రోజుల్లోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది. ఈ మద్యం స్కామ్ లో ఉన్న సునీల్ రెడ్డి కోసం కూడా గాలింపు చర్యలు చేపట్టాని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది.ప్రముఖ బాండ్లను తొలగించడం, నాసిరకం బ్రాండ్లను పెట్టడంతో పాటు 20,356 కోట్ల విలువైన మద్యం అమ్మకాలను గోప్యంగా నిర్వహించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. డిస్టలరీ కంపెనీల వద్ద నుంచి పెద్దయెత్తున ముడుపులు స్వీకరించారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. అతి పెద్ద కుంభకోణమని టీడీపీ నేతలు పదే పదే చెబుతుండటంతో రాష్ట్ర ప్రభుత్వమే ఈ దర్యాప్తు చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. సీబీఐ అంటే మళ్లీ జాప్యం జరిగే అవకాశముందని భావించి రాష్ట్ర ప్రభుత్వమే స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం ను ఏర్పాటు చేసి జగన్ ను అరెస్ట్ చేయడానికి అవసరమైన అన్ని దారులు వెతుకుతున్నట్లే కనిపిస్తుంది. దీనికి సంబంధించిన ఆధారాలను సేకరించే పనిలో అధికారులున్నట్లు తెలిసింది.


## పోలవరం బనకచర్ల ప్రాజెక్టు అడుగులు

ఒంగోలు, మార్చి 27, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదే పదే చెబుతున్న పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుల అనుసంధానానికి 81,900 కోట్లు ఖర్చు అవుతుందని లెక్కలు తేల్చింది ప్రభుత్వం. అయితే ఈ భారం రాష్ట్ర ఖజానాపై పడకుండా "ఆపరేషన్ మోడల్"లో అనుసంధానాన్ని పూర్తి చేయనుంది. దీనికి సంబంధించిన ఒక రూట్ మ్యాప్‌ని రెడీ చేస్తోంది ఏపీ ప్రభుత్వం. దీనికి సంబంధించిన అన్ని అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. గోదావరి జలాలను పోలవరం నుంచి లిఫ్టుల ద్వారా తరలించేందుకు అయ్యే విద్యుత్ వినియోగాన్ని ప్రాజెక్టు ప్రాంతంలోనే పంప్డ్ స్టోరేజ్, సోలార్ విద్యుత్ ప్లాంట్లు నెలకొల్పడం ద్వారా ఉత్పత్తి చేసి భారం తగ్గించవచ్చని చెప్పారు. దీనిపై సోమవారం సచివాలయంలో జలవనరుల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పోలవరం- బనకచర్ల ప్రాజెక్టల అనుసంధానానికి సంబంధించి డిటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు ఈ ఏడాది జూన్ 20 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఇదే ఏడాది అక్టోబర్ 20 కల్లా ప్రాజెక్టుకు సీడబ్ల్యూసీ ఆమోదం పొందేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు తెలిపారు. పర్యావరణ అనుమతులు కూడా పొంది, త్వరగా పనులు ప్రారంభించాలని చెప్పారు. పోలవరం-బనకచర్ల అనుసంధానానికి మొత్తం రూ.81,900 కోట్లు ఖర్చుకానుంది. ఈ అనుసంధానం ద్వారా రోజుకు 2 టీఎంసీలు డిశ్చార్జ్ అవుతుంది. 368.60 కిలోమీటర్లు ఓపెన్ కెనాల్ ద్వారా నీరు తరలిస్తారు. మెయిన్ టన్నెల్ 20.50 కిలోమీటర్లు ఉండగా, సిద్ధాపురం ట్విన్ టన్నెల్స్ 6.60 కిలోమీటర్లు, పైపులైను 17 కిలోమీటర్ల వరకు నిర్మిస్తారు. దీని కోసం మొత్తం 9 లిఫ్టులు వినియోగిస్తారు. 3,377 మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చేందుకు 15,300 ఎకరాల అటవీ భూమితో కలిపి మొత్తం 54,000 ఎకరాలు సేకరించాల్సి ఉంటుంది. అలాగే బొల్లాపల్లి రిజర్వాయర్ కోసం 5 గ్రామాల్లో 18 నివాస ప్రాంతాల వారికి పునరావాసం కల్పించాల్సి ఉంది. ఈ అనుసంధాన ప్రక్రియను ప్రభుత్వం మొత్తం 3 సెగ్మెంట్లుగా చేపట్టనుంది. పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజ్ దిగువన ఉన్న పవిత్ర సంగమం వరకు తాడిపూడి వరద కాలువ ద్వారా 175 కిలోమీటర్ల వరకు 18,000 క్యూసెక్కుల డిశ్చార్జ్‌తో నీటిని తరలిస్తారు. దీనికి 1,401 ఎకరాల భూమి అవసరం అవుతుంది. దీని కోసం రూ.13,800 కోట్లు ఖర్చు కానుంది. వైకుంఠపురం నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్ వరకు 23,000 క్యూసెక్కుల డిశ్చార్జ్‌తో నీటిని తీసుకువెళ్తారు. ఇందుకు ఓపెన్ కెనాల్ 83.40 కిలోమీటర్లు, 12.05 కిలోమీటర్లు పైపులైన్, 6 లిఫ్టులు నిర్మిస్తారు. 2,493 మెగావాట్ల విద్యుత్ వినియోగిస్తారు. 230 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఈ సెగ్మెంట్‌లోని బొల్లాపల్లి రిజర్వాయర్‌కు 152 టీఎంసీల లైవ్ స్టోరేజ్ సామర్థ్యం ఉంటుంది. ఇందుకు రూ.35,750 కోట్ల వ్యయం అవుతుంది.బొల్లాపల్లి రిజర్వాయర్ నుంచి బనకచర్ల రెగ్యులేటర్‌కు 23,000 క్యూసెక్కుల డిశ్చార్జ్‌తో నీటిని తరలిస్తారు. ఇందుకు ఓపెన్ కెనాల్ 109.80 కిలోమీటర్లు, పైపులైన్ 5.7 కిలోమీటర్లు, మెయిన్ టన్నెల్, సిద్ధాపురం ట్విన్ టన్నెల్స్ నిర్మిస్తారు. దీనికి రూ.32,350 కోట్ల ఖర్చు అవుతుంది. పోలవరం-బనకచర్ల అనుసంధానం పూర్తైతే రాష్ట్రానికి కలిగే ప్రయోజనాలు ఇవే. మొత్తం 12.4 లక్షల హెక్టార్లకు సాగునీరు అందుతుంది. కాలువ ప్రవహించే సుమారు 400 కిలోమీటర్లు పొడవునా ఉన్న గ్రామాలకు తాగునీటి సమస్య తీరడంతోపాటు భూగర్భ జలాలు పెరుగుతాయి. అలాగే 430 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. బొల్లాపల్లి రిజర్వాయర్‌లో మత్స్యసంపద... ఇలా వివిధ మార్గాల్లో ఏడాదికి రూ.12,294 కోట్ల సంపద సృష్టి జరుగుతుందని అధికారులు అంచనా వేశారు. మరి ఏపీ ప్రభుత్వం వేస్తున్న ఈ అంచనాలు ఏ మేరకు సాకారం అవుతాయో చూడాలి

## ఇంటర్ పరీక్షా విధానంలో మార్పులు

విజయవాడ, మార్చి 27, రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పబ్లిక్ పరీక్ష విధానంలో కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి. వీటిని 2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్నారు. మొదటిసారిగా ఇంటర్ విద్యలో ఒక్క మార్కు ప్రశ్నలను ప్రవేశపెడుతున్నారు. ఈ మేరకు ఇంటర్ సిలబస్, ప్రశ్నపత్రాల నమూనాలో ఇంటర్మీడియట్ బోర్డు పలు మార్పులు చేసింది. ఈ మార్పుల వివరాలను తాజాగా జూనియర్ కళాశాలలకు పంపింది. ఇంటర్ మొదటి ఏడాదిలో ఎన్‌సీఈఆర్టీ సిలబస్‌ను ప్రవేశపెడుతున్నారు. ఈ ఏడాది పదో తరగతిలో ఎన్‌సీఈఆర్టీ సిలబస్ తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. దీన్ని వచ్చే ఏడాదికి ఇంటర్మీడియట్‌కు పొడిగించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే ఇప్పటివరకు ఇంటర్ గణితంలో ఏ, బీ పేపర్లు ఉండగా 75 మార్కుల చొప్పున 150 మార్కులకు నిర్వహిస్తున్నారు. ఇకపై పబ్లిక్ పరీక్షల్లో ఈ రెండూ కలిపి ఒక్క పేపర్‌గానే ఇవ్వనున్నారు. మార్కులు సైతం వందకు కుదిస్తున్నారు. దీంతో వచ్చే ఏడాది ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులందరూ మ్యాథమెటిక్స్ ఒక్క పేపర్ వంద మార్కులకు పరీక్ష రాయాల్సి ఉంటుంది.అలాగే భౌతిక, రసాయనశాస్త్రాలు ఇప్పటివరకు 60 మార్కుల చొప్పున ఉండగా.. ఈ మార్కులు 85కి పెరిగాయి. మొదటి ఏడాదిలోని 15 మార్కులు, రెండో ఏడాదిలోని 15 మార్కులు కలిపి 30 మార్కులకు ప్రాక్టికల్స్ ఉంటాయి. బైపీసీలోని వృక్ష, జంతుశాస్త్ర సబ్జెక్టులు రెండింటిని కలిపి ఒకే పేపర్‌గా ఇవ్వనున్నారు. దీనిని జీవశాస్త్రంగా పిలుస్తారు. ఇందులో 43 మార్కులకు వృక్ష శాస్త్రం, 42 మార్కులకు జంతుశాస్త్రం ఉంటుంది. మొత్తం 85 మార్కులకు రాత పరీక్ష నిర్వహిస్తారు. సీఈసీ గ్రూపులో కామర్స్, అకౌంటెన్సీ కలిపి 50 మార్కుల చొప్పున ఒక పేపర్ ఉంటుంది. తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం సబ్జెక్టులకు ఎలాంటి మార్పు చేయలేదు. ఆంగ్లం, కామర్స్‌లో అకౌంటెన్సీ మినహా మిగతా అన్ని సబ్జెక్టుల ప్రశ్నపత్రాల్లోనూ నాలుగు సెక్షన్లు ఉంటాయి. సైన్సు గ్రూపుల్లో ఐదు సబ్జెక్టులు మాత్రమే ఉంటాయి. అన్ని పేపర్లలోనూ ఒక్క మార్కు ప్రశ్నలు ఉంటాయి. సీబీఎస్‌ఈ విధానంలో వీటిని ప్రవేశపెట్టారు.వచ్చే విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ మొత్తం పనిదినాలు 314 ఉన్నాయి. ఇందులో 79 సెలవులు ఉన్నాయి. మిగతా 235 రోజులు తరగతులు కొనసాగుతాయి. ఈ మేరకు ఎన్‌సీఈఆర్టీ సిలబస్ అమలు చేస్తున్నందున విద్యా సంవత్సరంలోనూ మార్పు చేసింది. ఏప్రిల్ ఒకటి నుంచి ఇంటర్ విద్యార్థులకు క్లాసులు పునఃప్రారంభమవుతాయి. ఏప్రిల్ 23 వరకు తరగతులు నిర్వహించి, 24 నుంచి జూన్ ఒకటి వరకు సెలవులు ఇస్తారు. దసరా సెలవులు సెప్టెంబరు 28 నుంచి అక్టోబరు 5 వరకు, సంక్రాంతి సెలవులు జనవరి 10 నుంచి 18 వరకు ఉంటాయి.

## కాకాణికి బిగిస్తున్న ఉచ్చు



నెల్లూరు, మార్చి 27, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వరుసగా కేసుల్లో ఇరుక్కుంటున్నారు.. నెల్లూరు జిల్లా వైసీపీలో అంతో ఇంతో యాక్టివ్‌గా ఉన్న కాకాణి చుట్టూ ఉచ్చు బిగుస్తుండటం పార్టీ శ్రేణుల్లో కలకలం రేపుతోంది.. తాజాగా క్వార్ట్జ్ ఖనిజం కొల్లగొట్టిన కేసులో మాజీ మంత్రిపై కేసు నమోదు చేశారు. మరోవైపు ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి సంతకాలను ఫోర్జరీ చేసిన కేసులో ప్రభుత్వం సిట్‌ను నియమించింది. ఎంపీ సంతకాల ఫోర్జరీ కేసులో సైతం కాకాణిని నిందితుడిగా చేర్చే సూచనలు కనిపిస్తున్నాయి. సర్వేపల్లి రిజర్వాయర్‌లో గ్రావెల్ కుంభకోణం వెనుక కూడా కాకాణి హస్తం ఉన్నట్లు అప్పట్లో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. ఈ పరిణామాలతో కాకాణికి కష్టకాలం తప్పదంటున్నారు.మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అరెస్టుకు రంగం సిద్దమైనట్లు జరుగుతున్న ప్రచారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతోంది . ఇప్పటివరకు జిల్లాలో ఇద్దరూ మాజీ మంత్రులు కాకాణి, సోమిరెడ్డిల మధ్య కొనసాగుతున్న మాటల యుద్ధం పోలీసుల రికార్డులకు ఎక్కింది. ఓ మైన్ ని కొల్లగొట్టి అక్రమంగా 250 కోట్ల రూపాయలకు పైగా దోచేసినట్లు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపణలు మేరకు మైనింగ్, పోలీసు అధికారులు రంగంలోకి దిగారు. ఇప్పటికే ఈ అభియోగంపై కేసులు కూడా నమోదు చేశారు. మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఈ కేసులో నాలుగో నిందితుడిగా చేర్చారు. ఈ నేపథ్యంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి అరెస్టు త్వరలోనే ఉంటుందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.వైసీపీ ప్రభుత్వ హయాంలో సైదాపురం మండలం పరిధిలో ఉన్న మైన్లలో భారీగా తవ్వకాలు జరిగాయి. ఆ క్రమంలోనే పొదలకూరు మండలంలోని రుస్తుం మైన్స్‌లో అక్రమంగా క్వార్ట్జ ఖనిజం కొల్లగొట్టినట్లు కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై కేసు నమోదు చేశారు. అక్కడ కోట్ల రూపాయల విలువైన ఖనిజ సంపద రాష్ట్ర సరిహద్దులు దాటింది. ఇతర దేశాల్లో ఆ ఖనిజానికి డిమాండ్ బాగా ఉండటంతో ధర కూడా బాగానే పలికిందంట. దాంతో మైనింగ్ నిర్వహించిన వారు కోట్లకు పడగలెత్తారు.అదంతా అక్రమమని గతంలోనే మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రాష్ట్ర మైనింగ్ శాఖతో పాటు కేంద్ర మైనింగ్ శాఖలకు కూడా ఫిర్యాదు చేశారు. 250 కోట్ల విలువైన ఖనిజ సంపాదన దోచుకున్నారని ఆ ఫిర్యాదులో ఆరోపించారు. అప్పట్లో ప్రభుత్వం వైసీపీది ఉండడంతో కాకాని గోవర్ధన్ రెడ్డి పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వైసిపి ప్రభుత్వంలో ఇదే రుస్తుం మైన్స్ వద్ద సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి క్వార్ట్జ ఖనిజం అక్రమంగా తరలిపోతుందని మూడురోజులపాటు సత్యాగ్రహ దీక్ష కూడా చేశారు. మైనింగ్ లోడ్లతో రవాణాకు సిద్ధంగా ఉన్న 40 లారీలను టీడీపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. అప్పట్లో అది పెద్ద కలకలమే రేపింది.వైసీపీ ప్రభుత్వంలో న్యాయం జరగదని భావించిన సోమిరెడ్డి కేంద్ర మైనింగ్ శాఖకు ఫిర్యాదు చేశారు. కేంద్రం ఆదేశాలకు తోడు రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ఈ కేసుకు ప్రాణం వచ్చింది. ఇటీవల ఇదే అంశాన్ని ఆయన అసెంబ్లీలో కూడా ప్రస్తావించారు. తనపై హిజ్రాలతో దాడి చేపించారని చెప్పుకొచ్చారు. ఆ క్రమంలో తాజాగా ఈ మైన్స్ నుంచి కోట్ల రూపాయలు కొల్లగొట్టి దోచుకున్నారంటూ మైన్స్ అధికారులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు.అప్పటి వరకు ఆ క్వారీ వైపు కన్నెత్తి కూడా చూడని మైనింగ్ శాఖ అధికారులు అక్కడికి వెళ్లి దోచుకుపోయిన క్వార్ట్జ విలువ రూ.250 కోట్లకు పైగా ఉంటుందని లెక్కలు కట్టారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో మొదట ముగ్గురిపై కేసు కట్టారు. కాకాణి ప్రధాన అనుచరులు ముగ్గురి పేర్లతో తొలుత ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే ఈ ముగ్గురు పోలీసులు తమ వద్దకు రాకముందే హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. తాజాగా మరో ఏడుగురిని ఈ కేసులో చేర్చారు.ప్రస్తుతం ఈ అంశం నెల్లూరు జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. రాష్ట్రవ్యాప్తంగా వరుసగా వైసీపీ నేతలు అరెస్ట్ అవుతున్న నేపథ్యంలో కాకాణి అరెస్టు ఖాయమన్న ప్రచారం జోరుగా సాగుతోంది. కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడంతో కాకాణి ముందు వరుసలో ఉంటున్నారు. అందుకే కూటమి ప్రభుత్వం ఆయనపైన దృష్టి పెట్టిందంటున్నారు. మరోవైపు ఈ కేసు పై కాకాని గోవర్ధన్ రెడ్డి స్పందిస్తూ.. కేసుల నమోదు కొత్త విషయం ఏమి కాదని.. కేసులు పెట్టి బెదిరిస్తే భయపడే ప్రసక్తే లేదంటుండటం విశేషం.ఈ అంశంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని కాకాణి స్పష్టం చేస్తున్నారు.

# ఉదయాన్నే రాగి జావ తాగితే అంతులేని శక్తి మీ సొంతం!



రాగి (ఫింగర్ మిల్లెట్) అనేది అనేక పోషకాలు కలిగిన ధాన్యం. రాగి జావ అనేది తెలుగునాట ముఖ్యమైన ఆరోగ్యకరమైన పానీయం. దీనిలో ఉండే పోషకాలు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. రాగిలో ముఖ్యంగా క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, ప్రోటీన్లు, ఆహార ఫైబర్, విటమిన్‌లు (ః1, ః2) లకు సమృద్ధిగా ఉంటాయి. రాగిని జావ రూపంలో తీసుకుంటే, మన శరీరానికి పుష్కల పోషకాలు అందుతాయి. రాగి జావ తాగడం వల్ల కలిగే కొన్ని ముఖ్యమైన ప్రయోజనాలు చూద్దాం. 1. ఎముకల బలం రాగిలో క్యాల్షియం అధికంగా ఉంటుంది. క్యాల్షియం మన ఎముకలకు ముఖ్యమైన మూలకం. కాబట్టి, రాగి జావ పిత్తశూల సమస్యలు, బలహీనమైన ఎముకలు ఉన్నవారికి ఎంతో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా చిన్న పిల్లలు మరియు వృద్ధులకు ఎముకల బలం కోసం రాగి జావ చాలా మంచిది. 'డీ మార్ట్, స్టార్ బజార్.. ఎందులో ధరలు తక్కువా..!" 2. ఇన్ఫెక్షన్ల నిరోధం రాగిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు మరియు ఫైటోన్యూట్రియెంట్స్ శరీరంలో ప్రమాదకరమైన ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. ఇది మన రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచి, అనేక రకాల ఇన్ఫెక్షన్లను నివారించడంలో సహాయపడుతుంది. 3. జీర్ణశక్తి పెంపు రాగి జావలో ఉండే అధిక ఫైబర్ పదార్థం జీర్ణవ్యవస్థను క్రమబద్ధీకరిస్తుంది. ఇది మలబద్ధకం సమస్యలను తగ్గించి, జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేయడంలో సహాయపడుతుంది. రోజూ రాగి జావ తాగడం వలన జీర్ణాశయ సంబంధిత సమస్యలు కూడా తగ్గుతాయి. 4. డయాబెటిస్ నియంత్రణ రాగిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను స్తిరంగా ఉంచడంలో సహాయపడుతుంది. డయాబెటిస్ ఉన్నవారు కూడా రాగి జావను చక్కని ఆహారంగా పరిగణించవచ్చు. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. "ఏపీలో ఉచిత గ్యాస్ సిలెండర్లు అప్పటి నుంచే-షరతులివే-మంత్రి ప్రకటన..!" 5. బరువు తగ్గడం రాగిలో ఉండే ప్రోటీన్ మరియు ఫైబర్ అధికంగా ఉండటం వలన ఆకలి నియంత్రణలో సహాయపడుతుంది. ఇది కడుపు నిండిన భావన కలిగిస్తుండటం వలన, ఎక్కువకాలం ఆకలి వేయకుండా ఉంటుంది. అందువల్ల, ఇది బరువు తగ్గాలనుకునే వారికి ఎంతో మేలు చేస్తుంది. ఎన్కౌంటర్ చేయండి.. డబ్బు తీసుకెళ్లండి 5 6. రక్తహీనత నివారణ రాగిలో ఐరన్ శాతం ఎక్కువగా ఉంటుంది, ఇది రక్తహీనత (అనీమియా) సమస్యను నివారించడంలో ఎంతో సహాయపడుతుంది. గర్భిణీ స్త్రీలు మరియు రక్తహీనతకు గురయ్యే వారు ఈ రాగి జావను తీసుకోవడం ద్వారా ఐరన్ తక్కువతనాన్ని అధిగమించవచ్చు. "ఏపీలో మద్యం రేట్లు తగ్గలేదా ? రూ.99 క్వార్టర్ బాటిల్ కిక్కెంత ?" 7. చర్మ ఆరోగ్యం రాగిలో ఉండే మెథియోనిన్ అనే ఆమినో ఆమ్లం చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది చర్మానికి కావాల్సిన పోషకాలను అందించి, చర్మం మృదువుగా మరియు ఆరోగ్యవంతంగా ఉండేలా చేస్తుంది. 8. శరీరానికి తక్షణ శక్తి రాగి జావ తాగడం వలన శరీరానికి తక్షణ శక్తి అందుతుంది. రాగిలో గ్లూకోజ్ అందుబాటులో ఉండటం వలన ఇది శరీరానికి త్వరగా జీర్ణమై, శక్తిని అందిస్తుంది. ముఖ్యంగా ఉదయం తాగినప్పుడు ఇది ఆ రోజంతా శక్తివంతంగా ఉండటానికి సహాయపడుతుంది. 9. హృదయ ఆరోగ్యం రాగి జావలో ఫైబర్ ఎక్కువగా ఉండటం వలన ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. అధిక కొలెస్ట్రాల్ గుండె సమస్యలకు కారణమవుతుంది. రాగి జావ తాగడం వలన హృదయ సంబంధిత వ్యాధులను నివారించుకోవచ్చు. 10. మానసిక ప్రశాంత రాగి జావలో ట్రిప్టోఫాన్ అనే ఎసెన్షియల్ ఆమినో ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో సెరోటోనిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది, ఇది మానసిక ప్రశాంతతను మరియు సంతృప్తిని కలిగిస్తుంది. కాబట్టి, రాగి జావ తరచుగా తీసుకుంటే ఒత్తిడి, మనోవ్యాధులను తగ్గించుకోవచ్చు. తయారుచేసే విధానం రాగి జావను తయారుచేయడం చాలా సులభం. ముందుగా రాగి పిండిని నీటిలో కలిపి, మరిగించడం అవసరం. ఈ మిశ్రమాన్ని బాగా మరిగించాక, చిటికెడు ఉప్పు లేదా బెల్లం కలిపి తీసుకోవచ్చు. కొందరు దీనిలో పాలు, బాదం పప్పు కూడా కలిపి రుచిగా తీసుకుంటారు. రాగి జావ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు అనేకం. ఇది ఆరోగ్యానికి సహాయపడటమే కాకుండా, శరీరానికి అవసరమైన అనేక పోషకాలను అందిస్తుంది. రాగి వంటి సంప్రదాయ ఆహార పదార్థాలు మన ఆరోగ్యాన్ని కాపాడటంలో ఎంతో ముఖ్యమైనవి. ఈ కారణంగా రాగి జావను మన ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన శైలిని కొనసాగించవచ్చు

# ప్రతి రోజూ జొన్న రొట్టెలు తింటున్నారా?.. అయితే మీ శరీరంలో కలిగే మార్పులు ఇవే!

జొన్నలు లేదా సొర్గమ్ అనేది ఒక పౌష్టిక ధాన్యం, జొన్న రొట్టెలు తెలుగునాట సంప్రదాయ ఆహార పదార్థాలలో ఒకటి. ఇది పూర్వకాలం నుండి మన ఆహారంలో ముఖ్యమైన భాగంగా ఉంది. జొన్నలలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, మరియు ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండి, శరీరానికి ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలు అందిస్తాయి. జొన్న రొట్టెలు రోజూ తినడం వల్ల కలిగే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. 1. శరీరానికి శక్తి జొన్న రొట్టెలు అధిక పౌష్టిక విలువలను కలిగి ఉంటాయి. ఇవి కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్, మరియు ఇతర ముఖ్యమైన పోషకాలు ఎక్కువగా కలిగి ఉండడం వలన శరీరానికి ఇంధనం అందించి, శక్తిని నిలుపుకొంటాయి. రోజూ ఉదయాన్నే జొన్న రొట్టెలు తినడం వలన శరీరానికి అవసరమైన శక్తిని అందించి, చురుకుదనాన్ని కలిగిస్తాయి. "ఆమ్రపాలి పవన్ పేషీకి కాదు..! అందుకేనా చంద్రబాబు ఆలస్యం..?" 2. జీర్ణవ్యవస్థకు మేలు జొన్నలలో అధికంగా ఉండే డైట్ ఫైబర్ జీర్ణవ్యవస్థను క్రమబద్ధంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది మలబద్ధకం సమస్యలను తగ్గించి, పేగు సంరక్షణను మెరుగుపరుస్తుంది. ఫైబర్ ఎక్కువగా ఉన్న ఆహారం తినడం వలన జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది. జొన్న రొట్టెలు తీసుకోవడం వలన జీర్ణం సులభంగా జరుగుతుంది. 3. బరువు తగ్గడంలో సహాయం జొన్న రొట్టెలు తినడం వలన బరువు తగ్గేందుకు సహాయపడవచ్చు. వీటిలో ఉండే పీచు (ఫైబర్) మరియు ప్రోటీన్ ఎక్కువ ఉండడం వలన, ఆకలి త్వరగా వేయదు. ఇది చాలా కాలం కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. అధిక కొలెస్ట్రాల్ తగ్గించి, అనవసరమైన కేలరీలను తగ్గించుకోవచ్చు. బరువు తగ్గాలనుకునే వారు జొన్న రొట్టెలను తమ ఆహారంలో భాగం చేసుకోవచ్చు. 4. రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ జొన్నల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, కాబట్టి ఈ రొట్టెలు తినడం వలన రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది ముఖ్యంగా డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు చేస్తుంది. జొన్న రొట్టెలు తినడం వలన రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించి, మధుమేహం రాకుండా చూసుకోవచ్చు. "ఏపీలో మద్యం రేట్లు తగ్గలేదా ? రూ.99 క్వార్టర్ బాటిల్ కిక్కెంత ?" 5. హృదయ ఆరోగ్యం జొన్న రొట్టెలు హృదయ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిలో ఉండే ఫైబర్ మరియు యాంటీ ఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, గుండె సంబంధిత వ్యాధులను నివారిస్తాయి. ఇవి గుండె రోగాలను దూరంగా ఉంచడంలో సహాయపడతాయి. హృదయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి జొన్న రొట్టెలు తినడం మంచిదని సూచించబడింది. 6. రక్తహీనతను తగ్గిస్తుంది జొన్నలు అధికంగా విటమిన్లు, ఖనిజాలు కలిగి ఉంటాయి. ముఖ్యంగా, ఇనుము, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ ః వంటి విటమిన్లు శరీరానికి పుష్కలంగా అందుతాయి. ఇవి శరీరంలో రక్తహీనతను (అనీమియా) తగ్గించడంలో సహాయపడతాయి. రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. " కిర్రాక్ ఆర్పీకి జబర్దస్త్ నటుడు కౌంటర్.. రోజాకు మద్దతుగా కామెంట్స్ " 7. ఎముకల బలం జొన్నల్లో ఉన్న మెగ్నీషియం, కాల్షియం వంటి ఖనిజాలు ఎముకల బలాన్ని పెంచుతాయి. ఎముకల సంబంధిత వ్యాధులు మరియు నాజుకుతనం సమస్యలను తగ్గించడానికి జొన్న రొట్టెలు మంచి ఆహారం. దీన్ని రోజూ తినడం వలన ఎముకలు బలంగా ఉంటాయి, ముఖ్యంగా వృద్ధులకు ఇది ఎంతో మేలు చేస్తుంది. 8. కాన్సర్ నిరోధకత జొన్నల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వలన, ఇవి క్యాన్సర్ కణాల వృద్ధిని నిరోధించడంలో సహాయపడతాయి. జొన్నలలో పాలీఫినాల్స్ అనే పదార్థం ఉండి, ఇది శరీరంలో ఏర్పడే ఫ్రీ ర్యాడికల్స్‌ను తగ్గిస్తుంది. ఫ్రీ ర్యాడికల్స్ శరీరానికి హాని చేసేవి కాబట్టి, జొన్నలు తీసుకోవడం వలన ఈ ప్రమాదాన్ని నివారించవచ్చు. 9. రోగనిరోధక వ్యవస్థ బలోపేతం జొన్నల్లో ఉండే విటమిన్ సి మరియు ఇతర యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. ఇది శరీరంలో వ్యాధి కారకులను ఎదుర్కొనే శక్తిని పెంచుతుంది. రోగనిరోధక వ్యవస్థ బలంగా ఉండటంతో, శరీరం అనేక వ్యాధులను సులభంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంటుంది. 10. మానసిక ప్రశాంతత జొన్నల్లో ఉండే ఫైబర్ మరియు ప్రోటీన్లు నెమ్మదిగా జీర్ణమవుతూ, మెదడుకు అవసరమైన శక్తిని అందిస్తాయి. దీనివల్ల మానసిక ప్రశాంతత కలిగించి, ఉత్కంఠ, ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. రోజూ జొన్న రొట్టెలు తినడం వలన మెదడుకు సరైన ఆహారం అంది, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. జొన్న రొట్టెలు మన ఆరోగ్యానికి ఎన్నో విధాలుగా ప్రయోజనకరంగా ఉంటాయి. ఇవి శరీరానికి అవసరమైన పౌష్టిక విలువలను అందించడమే కాకుండా, జీర్ణవ్యవస్థను మెరుగుపరచడం, బరువు తగ్గించడం, గుండె ఆరోగ్యం, ఎముకల బలం వంటి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. సంప్రదాయ ఆహారంలో భాగమైన జొన్న రొట్టెలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చు.



# పుచ్చ గింజలు పారేస్తున్నారా? ఇవి తెలిస్తే తెచ్చుకుని మరీ తింటారు!

ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. ఇటీవల ఆరోగ్యం పైన చాలామందికి అవేర్నెస్ వచ్చింది. ఈ క్రమంలో ఆరోగ్యంగా ఉండాలంటే ఏం తినాలి? ఏం తినకూడదు? అనేది తెలుసుకొని మరీ జాగ్రత్త పడుతున్నారు. ఆరోగ్యంగా ఉండాలనుకునేవారు, శరీరానికి అన్ని పోషకాలు అందాలని భావించేవారు కొన్ని రకాల గింజలను తింటే ప్రయోజనం ఉంటుందని గుర్తించారు. గుమ్మడి గింజలు, పొద్దుతిరుగుడు గింజలు, పుచ్చ గింజలు, ఫ్లాక్స్ సీడ్స్ ఇలా రకరకాల గింజలు మన ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని గుర్తించారు. పుచ్చ గింజల్లో పోషకాలు ఫుల్ ఇక గింజలలో విశేషమైన పోషకాలు ఉన్న పుచ్చగింజలు ఇచ్చే ఆరోగ్య ప్రయోజనాలను ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చాలామంది పుచ్చకాయలను తిని పుచ్చగింజలను మాత్రం పారేస్తారు. అయితే పుచ్చగింజల్లో బోలెడు పోషకాలు ఉంటాయని అవి మనకు కావలసిన ఆరోగ్యాన్ని ఇస్తాయని తెలుసుకోవలసిన అవసరం ఉంది. పుచ్చకాయ గింజల్లో విటమిన్లతో పాటు మెగ్నీషియం, ఐరన్, పొటాషియం, ఫాస్ఫరస్, జింక్, కాపర్, మాంగనీస్ సమృద్ధిగా ఉంటాయి. "ఆమ్రపాలి పవన్ పేషీకి కాదు..! అందుకేనా చంద్రబాబు ఆలస్యం..?" పుచ్చ గింజలతో గొప్ప ఆరోగ్య ప్రయోజనాలు పుచ్చగింజలలో ఉండే అమైనో యాసిడ్ లు రక్తనాళాలను వెడల్పు చేసి రక్తప్రసరణ సాఫీగా జరిగేలా చేస్తాయి. పుచ్చ గింజలు మనకు గుండె జబ్బులు రాకుండా నిరోధిస్తాయి. మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని గణనీయంగా పెంచుతాయి. పుచ్చగింజల్లో ఉండే మోనోసాచ్యురేటెడ్, పాలి అన్సాచ్యురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. పుచ్చ గింజలతో పురుషులలో వీర్య కణాల వృద్ధి పుచ్చగింజలలో ఉండే లైకోపీన్ పురుషులలో వీర్యకణాల అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తుంది. పుచ్చ గింజలు స్పెర్మ్ కౌంటును పెంచి, స్పెర్మ్ నాణ్యతను కూడా మెరుగుపరుస్తాయి. పురుషుల సంతాన ఉత్పత్తికి ఇవి ఎంతగానో దోహదం చేస్తుంది. పుచ్చ గింజలను ఆహారంలో భాగంగా చేసుకుంటే కండరాలు బలోపేతం అవుతాయి. ఇవి కండరాల నొప్పులను గణనీయంగా తగ్గిస్తాయి. పుచ్చ గింజలు మన మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. : ఎన్కౌంటర్ చేయండి.. డబ్బు తీసుకెళ్లండి । బరువు తగ్గేందుకు పుచ్చ గింజలు మన శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి కాపాడతాయి. మన జ్ఞాపక శక్తిని పెంచడానికి, ఏకాగ్రతను మెరుగుపరచడానికి పుచ్చ గింజలు ఎంతగానో దోహదం చేస్తాయి. బరువు తగ్గడానికి కూడా పుచ్చ గింజలు దోహదం చేస్తాయి. పుచ్చగింజలలో లభించే మెగ్నీషియం జీవక్రియకు సంబంధించిన శక్తి ఉత్పత్తిలో ముఖ్యమైన పాత్ర పోషించి మన జీవక్రియను మెరుగుపరుస్తుంది. పుచ్చ గింజలలో చాలా తక్కువ క్యాలరీలు ఉండడం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి పోషకాహారం అని చెప్పాలి.



# ఇంట్లో ఈ మొక్కలుంటే..అందానికి అందం, ఆరోగ్యానికి ఆరోగ్యం

ఇంట్లో పెంచుకునే మొక్కలు అందానికి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తాయి. కొన్ని మొక్కలు గాలిని శుద్ధి చేస్తాయి, ఒత్తిడిని తగ్గిస్తాయి, మనసును ప్రశాంతంగా ఉంచుతాయి. ఆరోగ్యానికి మేలు చేసే కొన్ని మొక్కలు: స్నేక్ ప్లాంట్: ఈ మొక్క గాలిలోని బెంజీన్, ఫార్మాల్డిహైడ్ వంటి విషపదార్థాలను తొలగించి గాలిని శుద్ధి చేస్తుంది. ఇది చాలా తక్కువ నీరు అవసరమైన మొక్క కాబట్టి, దీనిని పెంచడం చాలా సులభం. అలోవెరా: అలోవెరా మొక్క చర్మ సంరక్షణకు చాలా ఉపయోగపడుతుంది. ఇది గాయాలు మానేయడానికి, చర్మం మంట తగ్గించడానికి సహాయపడుతుంది. తులసి: తులసి మొక్క ఆయుర్వేదంలో చాలా ప్రాముఖ్యత కలిగి ఉంది. ఇది జలుబు, దగ్గు వంటి సమస్యలను తగ్గించడానికి సహాయపడుతుంది. "తెలంగాణ ఐఏఎస్ అధికారికి ఏపీలో తొలి పోస్టింగ్-ఎక్కడో తెలుసా ?" స్పైడర్ ప్లాంట్: స్పైడర్ ప్లాంట్ గాలిని శుద్ధి చేయడంతో పాటు, వాతావరణాన్ని తేమగా ఉంచుతుంది. ఇది చాలా తక్కువ కాంతిలో కూడా బాగా పెరుగుతుంది. పీస్ లిల్లీ: పీస్ లిల్లీ మొక్క గాలిలోని బెంజీన్, ఫార్మాల్డిహైడ్, ట్రైక్లోరోఎథిలిన్ వంటి విషపదార్థాలను తొలగించి గాలిని శుద్ధి చేస్తుంది. ఇది నిద్రను ప్రేరేపించడానికి కూడా సహాయపడుతుంది. ఇంట్లో మొక్కలు పెంచడం వల్ల కలిగే మరికొన్ని ప్రయోజనాలు: మొక్కలను చూడడం, వాటిని తాకడం మనసును ప్రశాంతంగా ఉంచుతుంది.మొక్కలను పెంచడం ఒక రకమైన కళ. ఇది మనలోని క్రియేటివిటీని పెంపొందిస్తుంది. మొక్కలు గాలిలోని కార్బన్ డయాక్సైడ్‌ను తీసుకొని ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి. ఇది గాలి నాణ్యతను మెరుగుపరుస్తుంది.మొక్కలు ఎంచుకునేటప్పుడు ఈ కారణాలను పరిగణనలోకి తీసుకోండి. కొన్ని మొక్కలు ఎక్కువ కాంతిని ఇష్టపడతాయి, మరికొన్ని తక్కువ కాంతిలో బాగా పెరుగుతాయి.కొన్ని మొక్కలకు ఎక్కువ నీరు అవసరం, మరికొన్ని తక్కువ నీరు అవసరం.మీ ఇంటి అలంకరణ: మీ ఇంటి అలంకరణకు తగిన మొక్కలను ఎంచుకోండి. ఎన్కౌంటర్ చేయండి.. డబ్బు తీసుకెళ్లండి । ముఖ్యమైన విషయం: మొక్కలను ఎంచుకునేటప్పుడు, అవి విషపూరితమైనవో కావో తెలుసుకోవడం ముఖ్యం. ముఖ్యంగా పిల్లలు లేదా పెంపుడు జంతువులు ఉన్న ఇళ్లలో విషపూరితమైన మొక్కలను పెంచకూడదు. చిట్కాలు: మొక్కలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచండి.మొక్కలకు తగినంత నీరు మరియు ఎరువులు అందించండి.మొక్కలను క్రమం తప్పకుండా కత్తిరించండి. మీ ఇంటిని ప్రకృతి అందంతో నింపడానికి మరియు ఆరోగ్యంగా ఉండడానికి మొక్కలు పెంచడం చాలా మంచి మార్గం.






# సినిమా



## సికిందర్ వర్సెస్ మ్యాడ్ స్క్వేర్..



బాలీవుడ్ సినిమాలు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. కరోనా తర్వాత హిందీ సినిమా పరిశ్రమ సాధించిన సక్సెస్‌లు చాలా చాలా తక్కువ అనే విషయం తెల్సిందే. వందల కోట్ల బడ్జెట్ సినిమాల ఓపెనింగ్స్ చూస్తే నోరు వెళ్లబెట్టాల్సిందే. ఒకప్పుడు మినిమం వంద కోట్ల వసూళ్లు సాధించిన హీరోలు సైతం ఇప్పుడు పాతిక కోట్ల ఓపెనింగ్ కలెక్షన్స్‌ను రాబట్టడానికి కిందా మీదా పడుతున్నారు. బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ సూపర్ హిట్ కొట్టి చాలా కాలం అయింది. ఈయన హీరోగా మురగదాస్ దర్శకత్వంలో రూపొందిన సికిందర్ సినిమా మార్చి 30న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. విడుదలకు కేవలం రెండు రోజుల సమయం మాత్రమే ఉంది. ఇప్పటి వరకు మినిమం అడ్వాన్స్ బుకింగ్ నమోదు కాలేదని బాలీవుడ్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. : ఎంపురాన్ సల్మాన్ ఖాన్, రష్మిక మందన్న నటించిన ఈ సినిమా ఈద్ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. వీక్ మిడిల్‌లో రావడంను కొందరు తప్పుబడుతున్నారు. ఈ శుక్రవారం సినిమా వచ్చి ఉంటే బాగుండేది అనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. సినిమా విడుదల తేదీ విషయంలో మేకర్స్ తప్పుడు నిర్ణయం తీసుకున్నారు. బాలీవుడ్‌లో అసలే పరిస్థితులు బాగాలేవు. ఇలాంటి సమయంలో సల్లూ భాయ్ తన సికిందర్ విడుదల తేదీ విషయంలో ఇలాంటి తప్పుడు నిర్ణయం తీసుకున్నాడు ఏంటి అంటూ ఫ్యాన్స్ కొందరు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. సోమవారం విడుదల అనేది సల్మాన్ సినిమాకు ఎంత వరకు కలిసి వస్తుంది అనేది చూడాలి. ఇప్పటి వరకు అడ్వాన్స్ బుకింగ్ ద్వారా రూ.10 కోట్ల నమోదు అయినట్లు తెలుస్తోంది. విడుదలకు ఇంకా రెండు రోజుల సమయం మాత్రమే ఉంది. ఇప్పటి వరకు నమోదు అయిన అడ్వాన్స్ బుకింగ్ చాలా తక్కువ అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. బుక్ మై షో డేటాను చూస్తే గంటకు వెయ్యి టికెట్ల చొప్పున అమ్ముడు పోతున్నాయి. వీకెండ్ లేకున్నా రంజాన్ సెలవు కలిసి వస్తుందనే ఉద్దేశంతో సల్మాన్ రిలీజ్ ప్లాన్ చేసినట్లుగా తెలుస్తోంది. కానీ బుకింగ్ ఆశించిన స్థాయిలో నమోదు కావడం లేదు. ఇదే సమయంలో రేపు ప్రేక్షకుల ముందుకు రాబోతున్న మ్యాడ్ స్క్వేర్ సినిమా అడ్వాన్స్ బుకింగ్ చూస్తే మతి పోతుంది. గంటలకు దాదాపు 2 వేల నుంచి 3 వేల టికెట్లు బుక్ మై షో లో బుక్ అవుతున్నాయి. సికిందర్‌కి మోహన్ లాల్ సినిమా ఎల్ 2 నుంచి తీవ్ర పోటీ ఎదురవుతోంది. హిందీలోనూ ఎల్ 2 సినిమాను విడుదల చేస్తున్నారు. హిందీ వర్షన్‌కి మాత్రమే కాకుండా మలయాళ వర్షన్‌ని నార్త్ ఇండియాలో మంచి డిమాండ్ ఉంది. అత్యధిక టికెట్లు అమ్ముడు పోతున్నాయి. బాలీవుడ్ స్టార్ హీరోల సినిమాలు వస్తున్నా జనాలు పట్టించుకోవడం లేదు. కానీ టాలీవుడ్‌లో చిన్న హీరోల సినిమాలు, చిన్న బడ్జెట్ సినిమాలు వస్తున్నా కూడా జనాల నుంచి ఆధరణ ఎక్కువగా ఉంటుంది. సినిమాకు సాలిడ్ ప్రమోషన్స్ చేసి, జనాల్లో ఆసక్తి రేకెత్తిస్తే కచ్చితంగా అడ్వాన్స్ బుకింగ్ ఓ రేంజ్‌లో ఉంటున్నాయి. ఫలితం బాగుంటే భారీ వసూళ్లు నమోదు అవుతాయి. కానీ బాలీవుడ్‌లో ఎంతటి ప్రమోషన్ చేసినా స్టార్ హీరోల సినిమాలకు ఓపెనింగ్ అంతంత మాత్రమే నమోదు అవుతున్నాయి. బాలీవుడ్‌లో ప్రస్తుత పరిస్థితికి ఇది అద్దం పడుతుందని సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



## టైట్ సిచ్వేషన్ లో వెంకీ-బాలయ్య ఛాన్స్ ఇస్తారా?

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ డబ్బులు అవసరం ఉన్నంత కాలం సినిమాలు చేస్తానని ఇటీవలే క్లారిటీ ఇచ్చారు. దీంతో ఆయన మరికొన్నాళ్ల పాటు సినిమాలు చేస్తారని క్లారిటీ వచ్చేసింది. ఈ నేపథ్యంలో హరీష్ శంకర్ తెరకెక్కించాల్సిన 'ఉస్తాద్ భగత్ సింగ్' ఆలస్యమైనా ఉంటుందని తెలుస్తోంది. నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నుంచి కూడా ఈ విషయంలో క్లారిటీ వచ్చింది. కానీ షూటింగ్ ఎప్పుడు మొదలవుతుంది? అన్నది ఎవ్వరూ చెప్పలేని పరిస్థితే. అయితే పవన్ డేట్లు ఇచ్చేలోపు మరో సినిమా చేయాలని ఆలోచన చేస్తున్నాడు. దీనిలో భాగంగా నటసింహ బాలకృష్ణకు కూడా స్టోరీ చెప్పినట్లు వార్తలొస్తున్నాయి. కానీ బాలయ్య నుంచి ఇంకా గ్రీన్ సిగ్నల్ రాలేదు. ఎందుకంటే బాలయ్య ఫుల్ ఫాంలో ఉన్నారు. వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. 'అఖండ2' పాన్ ఇండియాలో రిలీజ్ అవుతుంది. సినిమాపై పాన్ ఇండియాలోనే భారీ



అంచనాలున్నాయి. ఇలాంటి టైమ్ లో? హరీష్ తో సినిమా కరెక్టేనా? అన్న సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఎంపురాన్ మరోవైపు హరీష్...విక్టరీ వెంకటేష్ కి కూడా స్టోరీ చెప్పినట్లు..ఆ కాంబినేషన్ లో కూడా సినిమా ఉంటుందనే ప్రచారం కూడా జరుగుతోంది. ఇది కూడా అంత ఈజీ కాదిప్పుడు. వెంకటేష్ ఇప్పుడు 300 కోట్ల క్లబ్ లో చేరిన హీరో. తదుపరి ఏ సినిమా చేసినా? అది అంతకు మించే ఉండాలి తప్ప తగ్గడానికి వీల్లేదు. వెంకటేష్ స్టోరీలు ఫైనల్ చేయాల్సింది సురేష్ బాబు. ఆయన ఇమేజ్ ని ఎన్ క్యాష్ చేసేది ఆయనే. సురేష్ బాబు నుంచి గ్రీన్ సిగ్నల్ వస్తేనే పట్టాలెక్కేదే. లేదంటే వెంకటేష్ ఒకే చేసినా సురేష్ బాబు వద్ద రిజెక్ట్ అయితే? ఛాన్సే ఉండదు. హరీష్ శంకర్ కి సరైన సక్సెస్ పడి కూడా చాలా కాలమవుతోంది. 'గబ్బర్ సింగ్' తర్వాత సరైన హిట్ పడలేదు. ఆ తర్వాత చేసిన సినిమాలేవి కమర్శియల్గా వర్కౌట్ అవ్వలేదు. 'ఉస్తాద్ భగత్ సింగ్' ప్రకటించిన తర్వాత పవన్ డేట్లు సర్దుబాటు కాని నేపథ్యంలో చేసిన చిత్రమే 'మిస్టర్ బచ్చన్'. ఈ సినిమా ఎఫెక్ట్ కూడా హరీష్ పై పడుతుంది. మిస్టర్ బచ్చన్ కూడా కూడా బాక్సాఫీస్ వద్ద తేలిపో యింది. మరి ఇలాంటి ప్రతికూల పరిస్థితుల నడుమ బాలయ్య...వెంకీ ఎస్ చెబుతారా? అన్నది సందేహమే. ఒకవేళ వాళ్లిద్దరులో ఎవరు ఒకే చేసినా హరీష్ కి లిఫ్ట్ ఇచ్చిన వాళ్లే అవుతారు.

## కీర్తి నెవ్వర్ బిఫోర్ కాంబినేషన్లు.. ఏంటీ ఇవన్నీ నిజమేనా?

కీర్తి సురేష్.. గతంలో కంటే ఈమధ్య గ్లామర్ డోస్ పెంచిన విషయం బాగానే హైలెట్ అవుతోంది. పెళ్లి అనంతరం అమ్మడు గ్లామర్ పరంగా ఫ్యాన్ ఫాలోయింగ్ ను గట్టిగానే పెంచుకుంటోంది. కానీ అమ్మడు ప్రొఫెషనల్ లైఫ్‌లో మాత్రం వెనుకబడినంత పని అవుతోంది. ఒకప్పుడు వరుస అవకాశాలతో పీక్ స్టేజ్‌లో ఉన్న ఈ మలయాళ బ్యూటీ, ఇప్పుడు మాత్రం సినిమాల ఎంపిక విషయంలో కాస్త వెనుకబడినట్టే కనిపిస్తోంది. అంతే కాకుండా వరుస సినిమాలు కూడా నిరాశపరుస్తున్నాయి. అయినా సరే, ఆమెపై టాలీవుడ్ నుండి బాలీవుడ్ వరకు పలు ప్రతిపాదనలు వస్తుండటమే కాదు, కొన్ని సెన్సేషనల్ కాంబినేషన్లు రూమర్‌గా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. వాటిలో నిజమెంతో, ఊహాగానమెంతో ఇంకా స్పష్టత లేదు కానీ, అభిమానుల్లో మాత్రం ఆసక్తి మోతాదుగా ఉంది. తాజాగా వినిపిస్తున్న రూమర్ ఏంటంటే.. కీర్తి సురేష్, రణబీర్ కపూర్ సరసన ఓ లవ్ స్టోరీలో నటించనుందట. ప్రస్తుతం రణబీర్ రామాయణం, లవ్ అండ్ వార్, యానిమల్ పార్క్ లాంటి భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉండటంతో, ఈ కాంబినేషన్ వర్కవుట్ కావడం సందేహంగానే కనిపిస్తోంది. మరొక ఇంట్రెస్టింగ్ గాసిప్ ప్రకారం, నితిన్ ? వేణు యెల్దండీ కాంబినేషన్‌లో తెరకెక్కబోయే ఎల్లమ్మ అనే లేడీ ఓరియెంటెడ్ సినిమాకు కీర్తి టైటిల్ రోల్ చేయబోతున్నట్లు టాక్. ఇది అధికారికంగా ఎనౌన్స్ కాకపోయినా, దాదాపుగా కన్ఫర్మ్ అనేలా ఇండస్ట్రీలో చెప్పుకుంటున్నారు. ఎంపురాన్ అలాగే విజయ్ దేవరకొండ రౌడి జనార్దన్ కూడా అమ్మడికే అనేలా కామెంట్స్ వస్తున్నాయి. రవికిరణ్ కోల దర్శకత్వంలో రూపొందే రూరల్ పొలిటికల్ డ్రామా. శ్రీ వెంకటేశ్వర



క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మించనున్నారు. ఈ సినిమాలో కీర్తి సురేష్ లీడ్ హీరోయిన్‌గా ఫిక్స్ అయ్యిందన్న టాక్ బలంగా ఉంది. ఇది నిజంగా కన్ఫర్మ్ అయితే, కీర్తికి కమర్షియల్ గా పెద్ద బ్రేక్ వచ్చే అవకాశం ఉంది. ఇక మరోవైపు ఆమె నటించిన కొన్ని ప్రాజెక్టులు ఇంకా లైన్‌లో ఉన్నాయి. చాలా కాలంగా నిర్మాణంలో ఉన్న రివాల్వర్ రీటా ఇప్పటికీ విడుదల తేదీని చూడలేకపోతోంది. సుహాస్‌తో చేస్తున్న ఉప్పు కప్పురంబు మూవీ కూడా ఏ దశలో ఉందో క్లారిటీ లేదు. కీర్తి బిజీగా కనిపించినా, ఆమె చేతిలో స్ట్రాంగ్ కమర్షియల్ ప్రాజెక్ట్ లేదు. మహానటితో వచ్చిన ఫేమ్‌ను సస్టైన్ చేయడంలో ఆమె పూర్తిగా సక్సెస్ కాలేకపోయినట్టే కనిపిస్తోంది. అయితే ఇప్పుడు వినిపిస్తున్న రూమర్స్ ప్రకారం ఏ ఒక్క సినిమా ఓకే అయినా అమ్మడి దశ తిరిగినట్లే. మరి మహానటి లక్కు ఎలా ఉందో కాలమే సమాధానం ఇవ్వాలి.

## చివరి నిమిషంలో సూపర్ స్టార్‌కి సోలో రిలీజ్

: ఉగాది, రంజాన్ ఒకేసారి వస్తున్న నేపథ్యంలో లాంగ్ వీకెండ్ వస్తుంది. దాంతో పెద్ద సినిమాలు ఐపీఎల్ ఉన్నప్పటికీ టెన్షన్ లేకుండా రిలీజ్‌కి సిద్ధం అయ్యాయి. సాధారణంగా సినిమాలు శుక్రవారం విడుదల అవుతూ ఉంటాయి. కానీ ఒక రోజు ముందుగానే మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రధాన పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో రూపొందిన ఎల్ 2 సినిమాతో పాటు విక్రమ్ హీరోగా నటించిన వీర ధీర సూరన్ సినిమా సైతం విడుదలకు సిద్ధం అయ్యాయి. ఎల్ 2 సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. కానీ వీర ధీర సూరన్ గురువారం ఉదయం 11 గంటలు అయినా షో పడలేదు. చివరి నిమిషంలో ఆర్థిక సమస్యల కారణంగా సినిమా షో పడలేదు. విక్రమ్ నటించిన 'వీర ధీర సూరన్' సినిమా గురువారమే ఖచ్చితంగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది అనే విశ్వాసంను చిత్ర యూనిట్ సభ్యులు వ్యక్తం చేస్తున్నారు. కాస్త ఆలస్యం అయినా సినిమాను నేడే విడుదల చేసే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. తమిళనాడులో సినిమా విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. కానీ తెలుగు రాష్ట్రాల్లో నేడు ఆ సినిమా విడుదల అయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ఇప్పటి వరకు బుకింగ్ ప్రారంభం కాలేదు, ఇక మీదట ప్రారంభం అవుతాయా అంటే అనుమానమే అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈ గురువారం సూపర్ స్టార్ మోహన్ లాల్ 'ఎల్ 2' సినిమానే సింగిల్‌గా రూల్ చేయబోతుంది. : ఎంపురాన్ రేపు ఎలాగూ తెలుగు ప్రేక్షకుల ముందుకు మ్యాడ్ స్క్వేర్, రాబిన్‌హుడ్ సినిమాలు రాబోతున్నాయి. ఆ రెండు సినిమాలకు పాజిటివ్ బజ్ ఉంది. కనుక ఎల్ 2 సినిమా ఏ మేరకు శుక్రవారం నిలుస్తుంది అనేది చూడాలి. నేడు ఎలాగూ సోలో రిలీజ్ దక్కింది. కనుక పాజిటివ్ రెస్పాన్స్ దక్కితే తెలుగు రాష్ట్రాల్లో మినిమం వసూళ్లు నమోదు చేసే అవకాశాలు ఉన్నాయి. మెట్రో నగరాల్లో ఒక మోస్తరు బుకింగ్ నమోదు కాగా, రూరల్ ఏరియాల్లో మొదటి షో కు పెద్దగా టికెట్లు బుక్ కాలేదు. దాంతో పలు చోట్ల షో లు క్యాన్సల్ అయ్యాయి. అయినా కూడా ఎల్ 2 కి పాజిటివ్ రెస్పాన్స్ వస్తే సాయంత్రంకు టికెట్ల బుకింగ్ పుంజుకునే అవకాశాలు ఉన్నాయి. మోహన్ లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్ కాంబోలో వచ్చిన 'లూసీఫర్' సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ సినిమాకు సీక్వెల్ కావడంతో ఈ సినిమాకు పాజిటివ్ బజ్ క్రియేట్ అయింది. తెలుగులో లూసిఫర్ ను చిరంజీవి రీమేక్ చేశారు. కానీ ఎల్ 2 ను రీమేక్ చేసే ఉద్దేశం లేకపోవడంతో డబ్బింగ్ చేసి విడుదల చేశారు. ఎల్ 2 సినిమా ప్రమోషన్ కోసం మోహన్ లాల్, పృథ్వీ



రాజ్ సుకుమారన్ హైదరాబాద్ వచ్చారు. మీడియాతో ఇంట్రాక్ట్ కావడంతో పాటు, అభిమానులతోనూ సందడి చేశారు. సినిమాకు దక్కిన ప్రీ రిలీజ్ బజ్ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో పాజిటివ్ బుకింగ్ నమోదు అయ్యాయి. ఈ సినిమా లాంగ్ రన్‌లో భారీ వసూళ్లు దక్కించుకోవాలంటే రేపు విడుదల కానున్న మ్యాడ్ స్క్వేర్, రాబిన్‌హుడ్ సినిమాలను తట్టుకోవాల్సి ఉంటుంది. వీర ధీర సూరన్ తో గట్టి పోటీ ఉంటుంది అనుకుంటే ఆ సినిమా దాదాపుగా తప్పుకోవడంతో ఎల్ 2 కి సోలో రిలీజ్ దొరికింది... మరి ఎల్ 2 ఈ తెలుగు సినిమాలను ఎలా ఎదుర్కొంటుంది అనేది చూడాలి.

## 'రామ్' రాజు భీమ్ కలయిక ఎప్పుడు..?

మాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఇద్దరు కలిసి ఆర్ఆర్ఆర్ సినిమా చేశారు. రాజమౌళి డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమా ఇంటర్నేషనల్ లెవెల్ లో సంచలనాలు సృష్టించింది. సినిమాలో రామ రాజుగా రామ్ చరణ్, కొమరం భీమ్ పాత్రలో ఎన్టీఆర్ ఇద్దరు నువ్వా నేనా అన్నట్టుగా వారి విశ్వరూపం చూపించారు.రాజమౌళి డైరెక్షన్ లో వచ్చిన అసలు సిసలు మల్టీస్టారర్ గా ఆర్ఆర్ఆర్ సూపర్ సెన్సేషనల్ గా ప్రూవ్ చేసింది. ఈ సినిమాలో చరణ్, ఎన్టీఆర్ తమ నటనతో వరల్డ్ సినీ లవర్స్ ని ఆకట్టుకున్నారు. ఈ సినిమాతో ఎన్టీఆర్, చరణ్ ఫ్రెండ్ షిప్ మరింత స్ట్రాంగ్ అయ్యింది. ఇప్పుడు కాదు ఎన్టీఆర్, రామ్ చరణ్ ఇద్దరు సీసీఎల్ ఏర్పడక ముందు జరిగిన టాలీవుడ్ సెలబ్రిటీ లీగ్ లో చాలా క్లోజ్ గా కనిపించారు. అప్పటి నుంచి ఎన్టీఆర్, రామ్ చరణ్ ఇద్దరు అదే రిలేషన్ మెయింటైన్ చేస్తూ వచ్చారు. అంతేకాదు ఎన్టీఆర్ బర్త్ డే కి చరణ్, చరణ్ బర్త్ డే కి ఎన్టీఆర్ ఇలా నైట్ పార్టీలు చేసుకునే వారు. ఈ విషయాలన్నీ ఫ్యాన్స్ కి తెలియకుండా చాలా సీక్రెట్ గా ఉంచారు. ఎన్టీఆర్, రామ్ చరణ్ ఇద్దరి మధ్య మంచి రిలేషన్ ఉంది. ఐతే ఆ హీరోల ఫ్యాన్స్ మధ్య మాత్రం అంత సఖ్యత లేదు. ఆర్ఆర్ఆర్‌సినిమా టైం లో అది పీక్స్ కి చేరింది. సినిమాలో పాత్రల స్క్రీన్ టైంతో పాటు హీరో, సైడ్ రోల్ అంటూ ఫ్యాన్స్ చేసిన సోషల్ మీడియా వార్ తెలిసిందే. ఎంపురాన్ సినిమా సినిమాకు ఈ వార్ పెరుగుతుందే కానీ తగ్గట్లేదు. ఇక ఆర్ఆర్ఆర్ తర్వాత ఎన్టీఆర్, రాం చరణ్ అసలు కలిసి కనిపించింది లేదు. ఆ సినిమా వచ్చి రెండేళ్లు అవుతున్నా ఏదో బర్త్ డే లకు విష్ చేసుకోవడం లాంటివి తప్ప పెద్దగా పార్టీలు కూడా చేసుకున్నట్టు లేదు. అప్పుడెప్పుడో ఇద్దరు అనుకోకుండా బేగంపేట ఎయిర్ పోర్ట్ లో కలిసి షేక్ హ్యాండ్స్ ఇచ్చుకున్నారంతే. మరి ఫ్యాన్స్ మధ్య దూరం వాళ్ల మధ్య కూడా పెంచేలా చేసిందా అన్న డౌట్ కూడా రేజ్ అవుతుంది. సినిమాలతో సాటి స్టార్స్ తో పోటీ పడతారు కానీ బయట మాత్రం వాళ్లంతా చాలా క్లోజ్ గా ఉంటారు. ముఖ్యంగా ఎన్టీఆర్, రాం చరణ్ ఇద్దరు మంచి స్నేహితులుగా ఉన్నారు. వాళ్ల ఫ్యాన్స్ మధ్య ఎలాంటి ఫైట్ ఉన్నా వాళ్లు మాత్రం అవేవి పట్టించుకోరు.. ఈ క్రమంలోనే నేడు రామ్ చరణ్ బర్త్ డే కి ఎన్టీఆర్ స్పెషల్ విషెస్ చెప్పాడు. హ్యాపీ బర్త్ డే మై డియర్ బ్రదర్ అంటూ రాం చరణ్ కి తారక్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రామ్ చరణ్ బర్త్ డే కాబట్టి ఎన్టీఆర్ పార్టీలో పాల్గొంటాడా అలా కలిసి పార్టీలో కనిపిస్తే మాత్రం వాళ్ల మధ్య దూరం అన్నది గాలి వార్తలే తప్ప వాళ్లు మాత్రం ఒక మంచి స్ట్రాంగ్ ఫ్రెండ్ షిప్ కొనసాగిస్తున్నట్టుగా వెల్లడించే ఛాన్స్ ఉంటుంది.

## జిల్లా జడ్పీ చైర్మన్ గా ఎన్నికైన వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థి ముత్యాల రామగోవింద రెడ్డి

### ప్రకటించిన జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి శ్రీధర్ చెరుకూరి




కడప(విజయ సారథి):కడప జిల్లా జడ్పీ చైర్మన్ గా వైయస్సార్సీపీ బ్రహ్మంగారిమఠం జడ్పిటిసి సభ్యులు రామ గోవిందరెడ్డి ఎన్నికయ్యారు.గురువారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎన్నిక ప్రత్యేక సమావేశం జిల్లా కలెక్టర్ శ్రీధర్చెరుకూరి నేతృత్వంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ ఓబులమ్మ పాల్గొన్నారు.ముందుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి కడప జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పదవి కి అభ్యర్థిని ప్రతిపాదించాలని జెడ్పీటీసీ సభ్యులను కోరడంతో.పోరుమామిళ్ల జడ్పిటిసి సభ్యులు ముత్యాల ప్రసాద్ చెన్నయ్య, వేముల జడ్పీటీసీ కోకటం వెంకట బయపురెడ్డిలు బి. మఠం జెడ్పీటీసీ సభ్యులు ముత్యాల రామగోవింద రెడ్డి పేరును ప్రతిపాదించడంతో పాటు ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరిచారు.తదుపరి ఏ ఒక్క అభ్యర్థి పేరును కూడా ప్రాదేశిక సభ్యులు ప్రతిపాదించకపోవడం, వైఎస్ఆర్సిపికి చెందిన ప్రాదేశిక సభ్యుల కోరం కూడా సరిపడా ఉండడంతో. బి.మఠం మండలానికి చెందిన ముత్యాల రామ గోవిందా రెడ్డిని వైఎస్ఆర్ జిల్లా పరిషత్ చైర్మన్ గా జిల్లా ఎన్నికల అధికారి ప్రకటించడం జరిగింది. అనంతరం వైఎస్ఆర్ జిల్లా పరిషత్ చైర్మన్ గా ముత్యాల రామ గోవింద రెడ్డితో.జిల్లా కలెక్టర్ ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది.అమలులో వున్న శాసనం, రాజ్యాంగం పట్ల శ్రద్ధతో స్వీకరించ బోవు బాధ్యతలను సత్యనిష్టతో భగవంతుని సాక్షి గా నిర్వహిస్తానని జడ్పీ చైర్మన్ గా ఎన్నికైన ముత్యాల రామ గోవిందరెడ్డితో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రమాణ స్వీకారం చేయించారు.అంతకుముందు ఉదయం 10 గంటలకు బ్రహ్మంగారిమఠం జడ్పిటిసి సభ్యుడు ముత్యాల రామ గోవిందరెడ్డి జడ్పీ సీఈఓ ఓబులమ్మకు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఆయన వెంట కడప ఎంపీ అవినాష్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డా. దాసరి సుధా, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఆర్.వి రమేష్ యాదవ్, యం వి.రామచంద్రారెడ్డి,డిసీ గోవింద రెడ్డి,ఇతర నేతలు పాల్గొన్నారు. జిల్లాలో మొత్తం 50 మంది జెడ్పీటీసీ సభ్యులుండగా ఇందులో పులివెందుల జెడ్పీటీసీ, ఒంటిమిట్ట జెడ్పీటీసీ స్థానాలు ఖాళీ ఏర్పడగా ప్రస్తుతం జిల్లా పరిషత్లో 48 మందిజెడ్పీటీసీ సభ్యులున్నారు. వారిలో గోపవరం మండల జెడ్పీటీసీ జయరామిరెడ్డి మాత్రమే తెలుగుదేశం పార్టీ నుంచి ఎన్నికయ్యారు. మిగతా అందరూ వైఎస్సార్సీపీ నుంచి ఎన్నికైన జెడ్పీటీసీ సభ్యులే వుండడంతో జడ్పిటిసి అధ్యక్ష ఎన్నిక లాంఛన ప్రాయంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు, జిల్లా పరిషత్ కో ఆప్షన్స్ సభ్యులు,జడ్పిటిసి సభ్యులు , తదితరులు, పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జ్యోతులకు శానిటేషన్ సిబ్బందిని నియమించిన. ఈవో ఆర్డి.సతీష్ కుమార్ రెడ్డి.



బనగానపల్లె(విజయ సారథి):నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారు బ్రహ్మోత్సవాలకు రాయ బారాధి జ్యోతి రథ మహోత్సవ కార్యక్రమాలకు బనగానపల్లె మండలం టంగుటూరు రామకృష్ణాపురం బీరవోలు మొదలగు గ్రామపంచాయతీల కార్యదర్శిలను శానిటేషన్ పనుల నిమిత్తము బనగానపల్లె ఈవో ఆర్ డి సతీష్ కుమార్ రెడ్డి నియమించారు ఈ విధులకు నియమించిన పంచాయతీ కార్యదర్శులు నందవరం చౌడేశ్వరి మాత దేవాలయం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కామేశ్వరమ్మ విరందరితో పనులు చేయించు కోవాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు మార్చి నుండి ఏప్రిల్ 5 వరకు విధులలో ఉండేటట్లు ఏర్పాటు చేశారు

## కాంగ్రెస్ పార్టీలో మరోసారి భగ్గుమన్న వర్గపోరు

గద్వాల : జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమంలో గద్వాల్ ఇన్ ఛార్జ్ సరిత మరోసారి అసంతృప్తి గళం వినిపించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంపత్ ప్రసంగాన్ని సరిత వర్గీయులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేరిక సమయంలో సమన్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఆవు ముందు భాగం మాకు, వెనక భాగం వాళ్లకు ఇచ్చారు. మేత మేము వేస్తున్నాం.. పాలు వాళ్ళు తీసుకుంటున్నారు. రోజుకో కార్యకర్త మీద కేసు అవుతుంది.. పోలీసులు మాకు స్పందించరు. మేము కాంగ్రెస్ పార్టీలో ఉన్నామో లేమో అర్థం కావట్లేదు. మేము ఏం మొహం పెట్టుకుని ఊర్లలో తిరగాలి. మా కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయం చేయాలి. 15 నెలలు ఓపిక పట్టినం.. ఇంకెన్ని రోజులు ఓపిక పట్టాలని గద్వాల్ కాంగ్రెస్ ఇన్ ఛార్జ్ సరిత అన్నారు.

## ఖాతాదారులు నామినీలను మర్చిపోరాదు




నందికొట్కూరు(విజయ సారథి):నందికొట్కూరు మండలం టెన్ బొల్లవరం గ్రామంలో గురువారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో, సొసైటీ ఫర్ రూరల్ ఎకో డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో ఖాతాదారుల అదనపు ప్రయోజనాల, రుణ సౌకర్యములు ,కొత్త స్కీములు, నామినీలు సవరణ బిల్లు అందులో తీసుకొస్తున్న మార్పులు తెలియజేస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సంస్థ అధ్యక్షులు దామోదర్ రెడ్డి సర్పంచ్ రాఘవరెడ్డి , రిసోర్స్ పర్సన్స్ కొమ్ముపాలెం శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఇకపై బ్యాంకు ఖాతాదారుల కొరకు నలుగురు నామినీలు ఉండే విధంగా, బ్యాంకింగ్ చట్టాల సవరణ బిల్లు పార్లమెంటు ఆమోదం తెలియజేసింది. బ్యాంకు ఖాతాలతో పాటు ,ఫిక్స్ డిపాజిట్లు( ఎఫ్డి )కు ఈ రూల్ వర్తిస్తుంది. ఈమెరకు ప్రతిపాదనలతో బ్యాంకు చట్టాల సవరణ బిల్లు 2024 కు పార్లమెంటు దీన్ని రాజ్యసభలో ఆమోదించారు. నామినీల సరైన వివరాలు లేకపోవడంతో, ఖాతాదారుల సొమ్ము బ్యాంకులో ఉండిపోతుందని, ప్రభుత్వం గుర్తించింది .అలా నిలవ ఉన్న సొమ్ము కోట్లల్లో ఉందని ,వాటిని తిరిగి ఖాతాదారులు పొందేందుకు కేవైసీని అప్డేట్ చేసుకోవాలని, అందుకు నామినీలు గతంలో ఒకరు ,ఇద్దరు ఉండేవారని, ఇప్పుడు మరింత సౌలభ్యం కొరకు ఖాతాదారులకు మరింత మేలు జరగడం కొరకు నలుగురి నామినేలు చేసుకోవచ్చని కొత్త చట్టాన్ని పార్లమెంటు ఆమోదించింది. నామినీలు నలుగురు అయినప్పుడు ఏ నామిని ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుందని చర్చ వచ్చినప్పుడు ఫస్ట్, సెకండ్, థర్డ్, ఫోర్త్ సీరియల్ గా ప్రాధాన్యత వీటిని ఖాతాదారులు గుర్తించాలని.., బ్యాంకు ఖాతాలు తెరవడం లావాదేవీలు నిర్వహించడం, మీ ప్రాంతాలలో బ్యాంకు యొక్క బిజినెస్ కరస్పాండెంట్( బిసి) ద్వారా కూడా ప్రారంభించవచ్చు, మీ గ్రామంలోని బ్యాంక్ బిజినెస్ కరస్పాండెంట్ మీ బ్యాంకు ద్వారా గుర్తించండి .మీ సమయాన్ని ,మీ ఖాతా వివరాలను సులభతరం చేసుకోండి..

## శ్రీశైలంలో ఉగాది మహోత్సవాల సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు

ట్రాఫిక్ పై ప్రత్యేక నిఘా కొరకు 03 డ్రోన్ కెమెరాల వినియోగం.

ట్రాఫిక్ నియంత్రణకు 15 బ్లూ కోల్ట్స్ వాహనాలు 10 రక్షక్ వాహనాల ఏర్పాటు.

సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన వాహనాల తొలగింపునకు టోయింగ్ వెహికల్స్ ఏర్పాటు:

నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్




శ్రీశైలం(విజయ సారథి):నంద్యాల జిల్లా శ్రీశైలంలో ఉగాది మహోత్సవాల సందర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దర్శన నిమిత్తం శ్రీశైలంనకు వచ్చు భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసేందుకు నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ గారు దిశా నిర్దేశం చేయడం జరిగింది.శ్రీశైలం శిఖరం వద్ద నుండి వద్ద నుండి ముఖద్వారం, సాక్షి గణపతి, హటకేశ్వరం,రామయ్య టర్నింగ్ టోల్గేట్ మరియు శ్రీశైలం లోని పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా 15 బ్లూ కోల్ట్ వాహనాలను మరియు 10 రక్షక్ వాహనాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వాహనాలు నిరంతరం మూవింగ్ చేస్తూ ఎక్కడ ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఎక్కడ ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం మరియు ఇతర అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.ముఖ్యమైన కూడళ్ల యందు పికెట్స్ లను ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ కొరకు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది.ఏదైనా సాంకేతిక కారణం వల్ల నిలిచిపోయి ట్రాఫిక్ అడ్డంగా ఉన్న వాహనాలను తొలగించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టోయింగ్ వాహనం ద్వారా ఇతర ప్రాంతాలకు తొలగించడం జరుగుతుంది.ట్రాఫిక్ నియంత్రణకు సరిపడా సిబ్బందితోపాటు ఇద్దరు డిఎస్పీ లతోపాటు 12 మంది ఇన్స్పెక్టర్లను ఏర్పాటు చేయడం జరిగింది.

## -తిరుపతి రూరల్ మండలం ఎంపీపీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

గతంలో వైఎస్ఆర్ సీపీ ఎంపీపీగా వున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి రాజీనామా చేసి చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడంతో ఖాళీ అయిన ఎంపీపీ స్థానం.-కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎంపీపీ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేయడంతో తిరుపతి రూరల్ ఎంపీపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన మూలం చంద్రమోహన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక -మండలంలో మొత్తం 37 మంది ఎంపీటీసీ సభ్యులు వుండగా అందులో 34 మంది హాజరు కావడంతో ఎన్నిక నిర్వహణకు చర్యలు తీసుకున్న అధికారులు.-తిరుపతి రూరల్ మండలం నుంచి ఎంపీపీగా ఒకే వ్యక్తి 'బి' ఫాం అందించడంతో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన ఎంపీటీసీలు. -ప్రత్యేక సమావేశానికి హాజరైన 34మంది ఎంపీటీసీల్లో 33 మంది ఎంపీటీసీల ఆమోదం తెలపడంతో వైఎస్ఆర్ సీపీ అభ్యర్థి మూలం చంద్రమోహన్ రెడ్డిని ఎంపీపీగా ప్రకటించిన ఎన్నికల అధికారి. -ఎంపీటీసీల ఆమోదంతో ఎంపీపీగా ఎన్నికైన మూలం చంద్రమోహన్ రెడ్డికి డిక్లరేషన్ అందించి, అక్కడికక్కడే ప్రమాణ స్వీకారం చేయించిన ఎన్నికల అధికారి.-ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎంపీపీ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించడంతో జగనన్న నాయకత్వం వర్ధిల్లాలి... మోహిత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో హోరెత్తించిన ఎంపీటీసీలు.-మోహిత్ రెడ్డి నాయకత్వంలో తిరుపతి రూరల్ ఎంపీపీ అభ్యర్థిని గెలిపించుకోవడంతో సంబరాలు చేసుకున్న పార్టీ నేతలు, కార్యకర్తలు .-టపాకాయలు పేల్చి, రంగులు చల్లుకుంటూ మోహిత్ రెడ్డిని ఊరేగించుకుంటూ తమ ఆనందోత్సాహాలను పంచుకున్న పార్టీ శ్రేణులు.-హైకోర్టు ఆదేశాలతో పోలీసుల భారీ భద్రత నడుమ విజయవంతంగా పూర్తి చేసిన తిరుపతి రూరల్ ఎంపీపీ ఎన్నిక.-హైకోర్టు ఆదేశాలతో వైఎస్ఆర్ సీపీ ఎంపీటీసీలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన పోలీసులు, -ఎంపిపి ఎన్నిక ప్రారంభం నుంచి ముగిసేంత వరకు భారీ భద్రత కల్పించిన తిరుపతి పోలీసులు.-తిరుపతి నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో జరిగిన హిసాత్మక సంఘటనలు దృష్టిలో ఉంచుకుని ముందుగానే



హైకోర్టును ఆశ్రయించిన వైఎస్ఆర్ సీపీ నేతలు.-తిరుపతి అదనపు ఎస్పీ రవిమనోహరాచారి పర్యవేక్షణలో భారీ భద్రతను ఏర్పాటు చేసి ఎన్నికలను పూర్తి చేసిన పోలీసులు. -వైఎస్ఆర్ సీపీ ఎంపీపీ అభ్యర్థి విజయోత్సాహంలో పాలు పంచుకున్న చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి.-ఎంపీడీవో కార్యాలయం నుంచి తుమ్మలగుంటకు చేరుకుని చెవిరెడ్డిని కలసి నూతన ఎంపీపీ మూలం చంద్రమోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీలు వి.మాదవరెడ్డి, వి.యశోదలతో పాటు ఎంపీటీసీలు.-నిజాయతీగా నిలబడి పార్టీ సూచించిన వ్యక్తిని ఎంపీపీగా గెలిపించిన ప్రతి ఒక్క ఎంపీటీసీని అభినందించిన చెవిరెడ్డి.-చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ పటిష్టతకు పనిచేస్తామని, ఎంపీపీ విజయం తమ బాధ్యతగా తీసుకున్నట్టు స్పష్టం చేసిన ఎంపీటీసీలు.

## ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు అండగా ఉంటున్నాం

రాష్ట్ర మంత్రి టీజీ భరత్.17 మందికి రూ.13,44,175

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి టీజీ భరత్

కర్నూలు(విజయ సారథి):ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలను ఆదుకుంటున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని ఆయన కార్యాలయంలో 17 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఆయన అందజేశారు. మల్లెపూరి వీర నారాయణకు రూ. 27493, నాటువ వీరాంజనేయులుకు రూ.75,000, ఉమావతి అనే మహిళ కూతురికి రూ.71,922, ఇండ్ల వెంకటరామయ్యకు రూ.32,324, నాగరకట్ట అబీదా బీకి రూ.81,000, వడ్ల యశోదకు రూ. 48,000, వి. ప్రసాద్కు రూ.23,420, ఏ.శోభారాణికి రూ.1,22,403, యం. హారిక రెడ్డికి రూ.52,833, షేక్ సుఫియాన్కి రూ.21,316, మరాఠి షిండే శ్రీనివాస రావుకి రూ.30,000, కనీజ్ ఫాతీమాకి రూ.1,27,786, పింజరి బషీర్ అహ్మద్కి రూ.50,933, నారా లీలావతికి రూ.2,30,000, అడ్డేకుల శాంతారాజుకి రూ.29,162, జూటూరు పరమేశ్వరప్పకి రూ.1,20,583, పి. వెంకట సుబ్బయ్యకి రూ. 2,00,000ల చెక్కులను మంత్రి టీజీ భరత్ బాదితులకు అందజేశారు. మొత్తం రూ.13,44,175ల చెక్కులు అందించినట్లు వివరాలు తెలిపారు. ఆపద సమయంలో నియోజకవర్గ ప్రజలను ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంత్రి టీజీ భరత్ కృతజ్ఞతలు తెలిపారు. చెక్కులు అందుకున్న వారు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి టీజీ భరత్ ల మేలు మరిచిపోలేమని సంతోషం వ్యక్తం చేశారు.


## సుజయీంద్ర నగర్ లో ఆక్రమణలు తొలగించండి

ఈఓపిఆర్డీ ప్రభావతి కి కాలనీ వాసులు మొర



మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయంమండల కేంద్రమైన మంత్రాలయంలోని సుజయీంద్ర నగర్ కాలనీలో ఆక్రమణకు గురైన రోడ్డును తొలగించాలని కాలనీ వాసులు ఇఒపిఆర్డి ప్రభావతికి మొర పెట్టుకున్నారు. గురువారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం చేరుకుని ఆమెకు గ్రామ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య కార్యదర్శి నాగరాజు సమక్షంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు కాలనీలో ఉన్న రోడ్డుకు ఇరువైపులా బండలు పాతి ఆక్రమించడం వల్ల రాక పోకలకు చాలా ఇబ్బందులు పడుతున్నాము అని రవి కులకర్ణి, సుయతీంద్ర అన్నారు. ఈకార్యక్రమం లో తంబీ రాఘవేంద్ర, చంద్రిక,మొహన్ రావు, రాఘవేంద్ర, నిర్మలా బాయి, పంచామృత రఘు, రజనీ భాయి తదితరులు పాల్గొన్నారు.

## జామియా మసీదులో ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి టీజీ భరత్



కర్నూలు(విజయ సారథి):కర్నూలు నగరంలోని గడియారం ఆస్పత్రి సమీపంలో ఉన్న జామియా మసీదులో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో కలిసి మసీదుకు వెళ్లారు. రోజా ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి ఉపవాస దీక్ష విరమింప చేశారు. అనంతరం నిర్వహించిన ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు. రంజాన్ నెల ముస్లింలకు ఎంతో పవిత్రమైనదన్నారు. ముస్లిం సోదర సోదరీమణులు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం గడ్డ వీధిలో టిడిపి నాయకులు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మంత్రి పాల్గొన్నారు.

## వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు అమీర్ భాషా ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ ...

ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి...

నంద్యాల జిల్లాదీ:27-03-2025.నంద్యాలలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ అమీర్ బాషా ఆధ్వర్యంలో చీరలు, రంజాన్ తోఫా కిట్లను వైసీపీ మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి పంపిణీ చేశారు.పట్టణం లోని రెండు వేల మంది పేద ముస్లిం కుటుంబాలకు చీరలు, రంజాన్ తోఫా కీట్లను ఉపాధ్యక్షుడు దాల్ మిల్ అమీర్, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి అందజేశారు.

## జిల్లా ప్రజా పరిషత్ కో ఆప్టెడ్ సభ్యునిగా మదర్ఖాన్ ఇలియాజ్ ఖాన్ ఏకగ్రీవంగా ఎన్నిక

### ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు(విజయ సారథి):జిల్లా ప్రజా పరిషత్ కో ఆప్టెడ్ సభ్యునిగా మదర్ఖాన్ ఇలియాజ్ ఖాన్ ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.గురువారం స్థానిక జిల్లా పరిషత్ సీఈఓ ఛాంబర్ లో జిల్లా ప్రజా పరిషత్ కో ఆప్టెడ్ మెంబర్ ఎన్నిక కి సంబంధించి మదర్ఖాన్ ఇలియాజ్ ఖాన్ నుండి ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి మరియు కలెక్టర్ నామినేషన్ పత్రాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి మరియు కలెక్టర్ మాట్లాడుతూ స్టేట్ ఎలెక్షన్ కమిషన్ వారి ఆదేశాల మేరకు షెడ్యూల్ ప్రకారం జిల్లా ప్రజా పరిషత్ కో ఆప్టెడ్ మెంబర్ ఎన్నుకోవడానికి నోటిఫికేషన్ ఇవడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఈరోజు ఉదయం 10 గంటల లోపు నామినేషన్లు తీసుకోవాల్సి ఉందన్నారు.10 గంటల లోపు కేవలం 1 నామినేషన్ మాత్రమే రావడం జరిగిందన్నారు..సంబంధిత నామినేషన్ ను స్క్రూటినీ చేసి వాలిడ్ నామినేషన్ గా డిక్లేర్ చేయడం జరిగిందన్నారు.పోటీ ఏమి లేనందున జిల్లా ప్రజా పరిషత్ కో ఆప్టెడ్ మెంబర్ గా మదర్ఖాన్ ఇలియాజ్ ఖాన్ ను ఏకగ్రీవంగా ప్రకటించడం జరిగిందన్నారు.అనంతరం ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి మరియు కలెక్టర్ మదర్ఖాన్ ఇలియాజ్ ఖాన్ కి డిక్లరేషన్ ఫామ్ అందచేసి ప్రమాణ స్వీకారం చేయించారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంగ వైకల్యం నివారణ అవగాహన కోసం ప్రపంచ యాత్ర




కర్నూలు(విజయ సారథి):కర్నాటక రాష్ట్రం రామనగర జిల్లా హారోహల్లి తాలూకా (బెంగళూరు కు దగ్గర) లో నివసిస్తున్న శ్రీ బి.వి.నారాయణ, 64 సంవత్సరాలు వయస్సు గల ఇతను శారీరకంగా వికలాంగుడు,54 సంవత్సరాల వయస్సు లో ఉన్న సమయం లో కొంతమంది యువకులు రాత్రి మోటార్ సైకిల్ తో ఆయనను తగలడం వల్ల మోకాలు విరిగి ఇతను వికలాంగుడు అయ్యాడు.ఇతను రెండు చక్రాల మోటార్ సైకిల్ ను నాలుగు చక్రాల బండిగా తయారు చేసుకున్న వికలాంగుల మోటార్బైక్ లో ప్రయాణిస్తున్నారు, శారీరకంగా వికలాంగులను ప్రోత్సహించడానికి, ప్రజలలో అవగాహన కల్పించడానికి , శాంతి మరియు సోదరభావాన్ని ప్రోత్సహించడానికి ఆయన ప్రయత్నిస్తున్నారు. ఇతను ఈ వికలాంగుల వాహనంలో ఇపుడు మొదట ఢిల్లీ చేరుకుని భారత ప్రభుత్వంచే అనుమతి పొంది అక్కడ నుండి 20 దేశాల పర్యటన చేయాలని యోచిస్తున్నారు. గతంలో సైకిల్ పై భారత శాంతి యాత్ర మరియు ప్రపంచ పర్యటన చేసి ఉన్నారు.1979-80 లో సైకిల్ పై 59 దేశాలు 96,000 కిలోమీటర్ల దూరం ప్రయాణించారు, 2008లో మోటార్ బైక్ పై భారతదేశం చుట్టూ తిరిగి వచ్చారు మరియు 2014 లో హ్యాండిక్యాప్ బైక్ లో ఇదే మార్గంలో 30 దేశాలను 30,000 మైళ్ళు దూరం ప్రయాణించారు. అంగ వైకల్యం నివారణ కోసం అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రపంచ యాత్ర చేస్తూ బెంగళూరు నుండి ఢిల్లీ వెళ్ళు సమయంలో కర్నూలు కలెక్టరేట్ సందర్శించిన బి. వి. నారాయణ తన యాత్ర విశేషాలు మీడియాకు తెలియజేసుకున్నారు.

## జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్, జగ్గంపేట గ్రామపంచాయతీ సంయుక్తంగా ఏర్పాటుచేసిన మజ్జిగ, చల్లటి మంచినీళ్ల చలివేంద్రం ప్రారంభించిన జ్యోతుల నవీన్

కాకినాడ(విజయ సారథి):కాకినాడ జిల్లా జగ్గంపేట ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో గురువారం జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్, జగ్గంపేట గ్రామపంచాయతీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన మజ్జిగ, చల్లని మంచినీళ్ల చలివేంద్రం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జ్యోతుల నవీన్ చేతుల మీదుగా ప్రారంభించారు. విద్యార్థులకు, ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ వేసవికాలం రావడం ఎండ తీవ్రత పెరగడంతో ప్రతి ఒక్కరికి మజ్జిగ మంచినీళ్లు అందజేయాలని జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చలివేంద్ర ఏర్పాటు చేయడం దీనికి జగ్గంపేట గ్రామపంచాయతీ సహాయ సహకారాల అందించడం అభినందనీయమని అన్నారు. అనంతరం ఈనెల 29వ తేదీన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగ్గంపేట సెంటర్ టిడిపి జెండా స్థూపం నిర్మాణ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, జగ్గంపేట పంచాయతీ సెక్రెటరీ శివ, ఎంపీడీవో చంద్రశేఖర్, ఈఓఆర్డి భాస్కరరావు, బచ్చల సుధీర్, వేములకొండ జోగారావు, బదిరెడ్డి బాబి, కోడూరి సత్యనారాయణ, సందక శంకర్, కోడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఏలేశ్వరం మండలానికి సిమెంట్, తారు రోడ్లకునిధులు కేటాయించినందుకు ఎమ్మెల్యే సత్య ప్రభకు కృతజ్ఞతలు తెలిపిన మండల టిడిపి నాయకులు




కాకినాడ(విజయ సారథి): కాకినాడ జిల్లాఏలేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) ఆధ్వర్యంలో గురువారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలానికి బీటీ రోడ్లు సిసి రోడ్లు నిధులు కేటాయింపు పై మండల టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీమతి వరుపుల సత్య ప్రభ రాజా అన్ని శాఖలను సమన్వయ పరుస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. నియో జకవం గంలో చాలా రోడ్లు గత కొన్ని సంవత్సరాల నుంచి అభివృద్ధికి నోచుకోక అధ్వాన్నంగా తయారయ్యాయని, కూటమి ప్రభుత్వం ఏర్ప డ్డాక ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా గారి చొరవతో రోడ్లకు మహార్దశ కలిగిందని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా బీటీ రోడ్లు, సీసీ రోడ్లకు 15.83 కోట్లు మంజూరు చేయడం జరిగిందనీ అందులో 2.67 కోట్లు ఏలేశ్వరం మండలానికి మంజూరు చేయించిన ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా గారికి, గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి ఏలేశ్వరం మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సూతి అప్పలరాజు (బూరయ్య) మాజీ జెడ్పీటీసీ జ్యోతుల పెదబాబు , ఎంపీటీసీ పసల సూరిబాబు క్లస్టర్ ఇన్చార్జి ధనేకుల భద్రం , బసా ప్రసాద్ , ఎస్.జి.వి సుబ్బరాజు , చిక్కాల లక్ష్మణరావు , కొప్పుల బాబ్జీ, పలివెల వెంకటేశ్వరరావు , నూకతాటి ఈశ్వరరావు పలివెల శ్రీను , జిగటాపు సూరి బాబు , బుద్దా ఈశ్వరరావు , కర్రి సుబ్బారావు పెంటకోట శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## శంఖవరం మండలానికి సిమెంట్ రోడ్లు, తారు రోడ్లు నిధులు కేటాయించినందుకు ఎమ్మెల్యే సత్య ప్రభ కు అభినందనలు తెలిపిన మండల టిడిపి నాయకుడు




కాకినాడ(విజయ సారథి): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా సారథ్యంలో నియోజకవర్గ రోడ్లకు మహర్దశ పట్టిందని ఇందులో భాగంగాశ ంఖవరం మండలం సీతంపేట గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాత్రికేయ సవ ావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో శంఖవరం మండల పార్టీ అధ్యక్షులు బద్ది రామారావు కార్యదర్శి వెన్నా శివ , తెలుగు యువత అధ్యక్షులు కీర్తి సుభాష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీమతి వరుపుల సత్య ప్రభ రాజా నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. నియోజకవ ర్గంలో చాలా రోడ్లు గత కొన్ని సంవత్సరాల నుంచి అభివృద్ధికి నోచుకోక అధ్వాన్నంగా తయార య్యాయని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా గారి చొరవతో రోడ్లకు మహర్దశ కలిగిందని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా బీటీ రోడ్లు, సీసీ రోడ్లకు 15.83 కోట్లు మంజూరు చేయడం జరిగిందనీ అందులో 4.98 కోట్లు శంఖవరం మండలానికి మంజూరు చేయించిన ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా గారికి, గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి ప్రత్తిపాడు మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో పోలం చిన్న , మెరపల నరసయ్య , బొమ్మిడి సత్తిబాబు కరణం సుబ్రహ్మణ్యం , గాబు సుభాష్ , ఈగల దేవుడు పిర్ల అప్పారావు , కర్రి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర ల కు క్వారీ లను అప్పగిస్తాం,ముఖ్య మంత్రి ప్రకటన తో వడ్డెర ల లో ఆనందం

### కోనంగి శ్రీరామ్, టీడీపీ వడ్డెర సాధికార సమితి,




తిరుపతి. తిరుపతి(విజయ సారథి):ఎన్నో ఏళ్ల నుండి రాయి నే నమ్ముకొన్న జీవితాలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి గారు వరాల జల్లు కురిపించారు, దశబ్దాలా కాలం నుండి రాళ్లు కొడుతూ జీవించే బ్రతుకు ల్లో ఆనందం విరిసిల్లింది, ప్రధాన కుల వృత్తి గా రాళ్ళ కొట్టే వడ్డెరల కు ఇప్పటికి రాయి పైన హక్కు లేదు, బడా బాబులు క్వారీ ల పై పెత్తనం కొనసాగిస్తుంటే అదే క్వారీ లో దిన కూలీలు గా బ్రతుకు తున్న జీవితాల కు నేటి ముఖ్య మంత్రి ప్రకటన మా బ్రతుకు ల కు జీవం పోసినట్టు వుంది, బండ పైనే భరోసా లేని బ్రతుకుల కు నేటి కూటమి ప్రభుత్వం వడ్డెర ల కు క్వారీ లు అప్పగించి వారికీ మెరుగైన ఆయుధ పనిముట్లు అంద జెస్తాము ఆర్థికంగా వడ్డెర ల కు అన్ని రకాలుగా అండ గా ఉంటామని గౌరవ ముఖ్య మంత్రి వర్యులు మాకు వరాలు కురిసిన వేల మా ఆనందం పత్రికా ముఖంగా వ్యక్త పరుస్తున్నాం అంటూ తిరుపతి పార్లమెంట్ వడ్డెర సాధికార సమితి టీడీపీ కన్వీనర్ కోనంగి శ్రీరాములు ఈరోజు ప్రెస్ మీట్ లో అన్నారు.ఈరోజు బీసీ కుల సంఘాల తో సమావేశ అయిన కోనంగి కూటమి ప్రభుత్వం బీసీ ల కు పెద్ద పీట వేసిందని ఈ నిర్ణయం మా జీవితాలకు వెలుగు నింపనుందని పారదర్శకంగా సర్వే నిర్వహించి అధికారులు అర్హులైన వడ్డెర ల కు త్వరగా ప్రక్రియ ప్రారంభించాలి అని కోరారు,రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర,, గాండ్ల జగన్నాథం, అశోక్, రామారావు, కుమ్మరి తులసి దాస్, అనేకమంది పాల్గొన్నారు

## ఆల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు టోపీలు పంపిణీ..

కర్నూలు(విజయ సారథి):కర్నూలు కలెక్టర్ కార్యాలయంలోని సమాచార భవన్ నందు అల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు టోపీలు పంపిణీ చేసిన అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బి ఆనంద్ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ఎండా నాక వాననక న్యూస్ కవరేజ్ నిమిత్తం ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా న్యూస్ కవరేజ్ నిమిత్తం జర్నలిస్ట్ లు వెళ్తుంటారని, ఈ వేసవికాలంలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉ ండటం వలన జర్నలిస్టులు వడదెబ్బ తగలకుండా ఉండాలనే ఆలోచనతో మా ఆల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టోపీలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కర్నూలు జిల్లాలోనే కాకుండా మిగతా నియోజకవర్గాల్లో కూడా పంపిణీ చేస్తామని ఆయన అన్నారు. అనంతరం సీనియర్ జర్నలిస్టులు మీసాల రామస్వామి, మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో జర్నలిస్ట్ అల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు బి ఆనంద్ కుమార్ జర్నలిస్ట్ లకు టోపీలు పంపిణి చెయ్యడం చాలా శుభ పరిణామమని, ఈ సందర్భంగా అసోసియేషన్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.రవి, వలి, రంగస్వామి, శివశంకర్, సురేష్, రమేష్,తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.



## బుద్ధుల కుటుంబాలను పరిశీలించిన టిడిపి మహిళా అధ్యక్షురాలు స్వాతి



శ్రీకాకుళం(విజయ సారథి):శ్రీకాకుళం నియోజకవర్గం రూరల్ మండలం పెద్దగనగలవానిపేట పంచాయతీ పుక్కల్లవానిపేట గ్రామంలో గనగల శివ, గార మండలం అంపోలు గ్రామంలో అంబటి ముగతమ్మ, ఆడవరం గ్రామంలో ఇద్దుమాలిన అప్పారావు అనారోగ్య కారణంగా మరణించారని వారి కుటుంబ సభ్యులను తెలుగు మహిళ అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్ పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.

## ఇంటర్మీడియట్ అధికారి ఆర్ఐఓ ని సస్పెండ్ చేయాలి

### ఎంక్వయిరీ ల పేరుతో కాలయాపన చేస్తూ ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలకు వత్తాసు పలుకుతున్న ఆర్ఐఓ

### ఆర్ఐఓ ను తొలగించేంతవరకు ఉద్యమం ఉధృతం చేస్తాం

### ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యస్.ఈరేష్




మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం నియోజకవర్గం కోసిగి మండల కేంద్రమైన వైయస్సార్ సర్కిల్ నందు అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆర్ఐఓ ను సస్పెండ్ చేయాలని పెద్ద ఎత్తున రాస్తారోక నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉ పాధ్యక్షుడు యస్.ఈరేష్ మాట్లాడుతూ ముందస్తు అక్రమ అడ్మిషన్లు,అధిక ఫీజులు తీసుకుంటున్న కళాశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఆర్ ఐ ఓ కార్యాలయానికి వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.సోమన్న ఎస్.శాబీర్ భాష నగర అధ్యక్షులు అభి నగర నాయకులు నాని,శీను,శశి లను నోటికి వచ్చిన పదజాలలతో వారి తిడుతూ వారిని అవమానించి దాడికి ప్రయత్నించిన ఆర్ఐఓ ని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ నియమ నిబంధనలు లెక్కచేయని కళాశాలలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం న్యాయం చేయాలని కోరినా ఏఐఎస్ఎఫ్ నాయకులపై దాడికి పాల్పడడం సిగ్గుచేటు వెంటనే గురవయ్య శెట్టి అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలి,అన్నారు తక్షణమే ఇంటర్ బోర్డు అధికారి ఆర్ ఐ ఓపై ఎంక్వయిరీ వేసి వారిని విధుల నుండి తొలగించి విద్యార్థులు న్యాయం చేయాలని తెలిపారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఇంటర్ బోర్డు కార్యాలయాన్ని ముట్టడించడానికి కార్యక్రమాలకు పునుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మండల కార్యదర్శి అంజి ఉపాధ్యక్షులు దివాకర్,శివ,నరసింహులు,చంద్ర శేఖర్, గోపాల్,బాబు,కృష్ణమోహన్,మురళీధరన్, జగన్,బీరప్ప, సుందరాజ్,అభి,దానియేలు,సిరిధర్,వీరేంద్ర,ఎల్లప్ప,ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## తహసీల్దార్ కార్యాలయాలకు వచ్చే అర్జీదారులతో సత్ప్రవర్తనతో మెలగాలి

### జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

అనంతపురం(విజయ సారథి):తహసీల్దార్ కార్యాలయాలకు వచ్చే అర్జీదారులతో సత్ప్రవర్తనతో మెలగాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం కుందుర్పి, శెట్టూరు తహసీల్దార్ కార్యాలయాలను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు.×- ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణాలను సరైన విధంగా నిర్వహణ చేయాలని, రికార్డులను సక్రమంగా మెయింటైన్ చేయాలని మరియు కార్యాలయాలకు వచ్చే పిటిషనర్లతో సత్ప్రవర్తనతో ఉండాలని తగిన సూచనలు జారీ చేశారు. ఆయా తహసీల్దార్ కార్యాలయాలకు కాంపౌండ్ వాల్స్ ఏర్పాటు చేయాలని, అవసరమైన మరమ్మతులు చేపట్టాలని, ఆహ్లాదకర వాతావరణాన్ని తయారు చేయాలన్నారు. అంతకుముందు జాయింట్ కలెక్టర్ కంబదూరు ఎంపీపీ ఎన్నికల సందర్శన/తనిఖీకి పరిశీలకుడిగా హాజరయ్యారు. ఎంపీపీ ఎన్నికలను సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com